Reg. No. 757.

# అభినవసరస్వతి

యనునొక మాసపత్రిక.

అష్టావధాని జానపాటి పట్టాభిరామశాస్త్రిచే

ప్రచురింపఁబడుచున్నది.

జానపాడు.



సంపుటము 16 { 1924 సం॥ అక్టోబరు. } సంచిక 7.

విషయములు.



చందానిర్ణయము. సంవత్సరమునకు.

| | | | |
|---|---|---|---|
| ప్రధానపోషకులకు | రు 25 0 0 | సహాయులకు | రు 5 0 0 |
| పోషకులకు | రు 10 0 0 | చందాదారులకు | 3 0 0 |

Printed at the Chandrika Press, Guntur,
and published at Janapadu by the Editor, Astavadhan
Janapati Pattabhirama Sastry.

## చందా దయచేసిన ప్రధానపోషకులు.

౧ రామశింగుగారు - నెల్లుట్లపాపురసంస్థానముల మేనేజరు నెల్లుట్ల.
౨ బాకరాజు పరాంకుశరావుగారు యాడవరం.

## పోషకులు.

౧ గూడూరి వీరసాంబశివరావు సర్దేశపాండ్యాగారు, మానకొండూరు
౨ ఎనమండ్రి లక్ష్మీనరసింహముగారు, మర్చెంటు, బెజవాడ
౩ రాజా వెంకటాద్ర్యప్పారావు, బహదరుగారు, వుయ్యూరుఎస్టేటు
౪ రాజామంత్రిప్రెగడ వెంకటహనుమంతరావు, రాఘవరావుగార్లు, లింగగిరి
౫ లంగడ నరసింహారావుగారు, కరణం, మోర్జంపాడు
౬ శ్రీరామయాంబికా పుస్తకభాండాగారము, లక్ష్మీనర్సాపురము
౭ లింగాల వెంకటరెడ్డి దేశముఖుగారు, కుందవరము
౮ చారబుడ్డి రత్నారెడ్డిపటేలుగారు, న్యాలపోగుల
౯ లింగాల సీతారామరెడ్డి బండారెడ్డి, దేశముఖుగార్లు నారాయణపురము
౧౦ డి. లక్ష్మణసింగుగారు, జోనగాం
౧౧ నెల్లుట్ల నరసింహారావుగారు, జోనగాం
౧౨ గంగాచార్యులుగారు, ముక్త్యారు, దేశముఖు, ముసీదుపల్లె,
౧౩ పేకులపల్లి కృష్ణారెడ్డిగారు, కేశవాపురము
౧౪ శీతలసింగుగారు, మర్చెంటు, నాగవరము

## సహాయులు.

౧ వావిళ్ళ వెంకటేశ్వరశాస్త్రిగారు, చెన్నపట్టణము
౨ నడింపల్లి నరసింహారావుగారు, జిల్లా రిజిష్ట్రారాఫీసు, గుంటూరు
౩ తాచకొండ వెంకటరామయ్యగారు, యెనమదల
౪ బుడంపాటి సుబ్బయ్యగారు, మర్చంట్, కాకినాడ
౫ శ్యామాపంతుల వెంకటేశ్వరరావుగారు, తాలూకాదారు, [illegible]
౬ పెద్దిభట్ల వీరయ్యగారు, ప్లీడరు, బెజవాడ
౭ నెల్లుట్ల కేశవరావు దేశముఖుగారు, నెల్లుట్ల
౮ రంగరాజు గోపాలకిషన్‌రావు దేశముఖుగారు, పాపురం
౯ నారాయణరావుగారు, దాతారుపల్లె

## చందాదార్లు.

౧ శిష్టా వెంకటకృష్ణయ్యగారు - వకీలు బెజవాడ
౨ మొసలి పాపిరెడ్డిగారు - కొమ్మేపల్లి
౩ కాచరాజు రామచంద్రరావు దేశపాండ్యాగారు - [illegible]పల్లె
౪ బుస్సారి లాజోజిగారు - నారాయణపురము
౫ పోట్లపల్లి హనుమంతరావు దేశముఖగారు - [illegible]పల్లె
౬ రాయచూరి బండేరావుగారు - అయినాపురము.

# అభినవసరస్వతి

సంపుటము ౧౩ | జానపాడు రక్తాక్షి సం॥ ఆశ్వయుజమాసము. | సంచిక ౭

## విరూపాక్షపీఠాధ్యక్ష మోక్షప్రాప్తి.

శ్రీ శృంగగిరివిరూపాక్షపీఠాధ్యక్షులైన శ్రీ విద్యారణ్యభారతీస్వాములవారు జగద్గురుపీఠసామ్రాజ్యమును బరిత్యజించి మోక్షసామ్రాజ్య మధిష్ఠించిరని తెలుపుట కెంతయుఁ జింతిల్లుచున్నవారలము. వీరు యువసంవత్సరాషాఢమాసమునఁ బ్రభవించి స్వభాను సంవత్సర చైత్రమాసమున సన్న్యసించి జగద్గురుపీఠమధిరోహించి నలుబదిరెండు చాతుర్మాస్యలు గడపి యీరక్తాక్షి సంవత్సర శ్రావణమాసమున శరీరమును విడిచిపోయిరి. వీరి కలవడిన సకలసద్గుణములలోనను శాంతి యగ్రస్థానము వహించియుండెననుటకు సందియము లేదు. క్షమకు మించిన సద్గుణము లేదని సకలశాస్త్రములును జాటుచున్నవి. ఆజ్ఞమీఱి యవ్యక్తములు పలుకు నాత్మభృత్యులమీఁదఁగూడ నసహ్యము వహింపని యాస్వాములవారి శాంతికి మేరయుండదు. పారముగాంచకున్నను బహువిద్యలయందుఁ బ్రవేశము గలిగి పండితులఁ బ్రతిభఁ బరీక్షింపఁజాలుచుఁ బలుయశము నార్జించిన యీపరమహంసల పాండిత్యము ప్రశంసార్హము. వీరికి సుమారు సంవత్సరమునుండియే శరీరారోగ్యము తప్పియుండెను. అట్లయినను నాశ్రమోచితానుష్ఠానమునం దప్రమత్తులుగనే ప్రవర్తించుచు వచ్చిరి. 103 డిగ్రీల జ్వరము వచ్చిననాఁడుగూడ స్నానమును శివపూజయును మానని వీరి నిష్ఠ వర్ణనాతీతము. శ్రీవారి యీసంవత్సరపుఁ జాతుర్మాస్యవ్రతము నిజామురాష్ట్రమందలి మెదక్ జిల్లా సదాశివునిపేటలోఁ బ్రారంభింపఁబడి నెలదినములు జరుగుటయు జ్వరభూతము దినదినప్రవర్ధమానమై క్షీణింపఁజేసెను. అట్లు క్షీణించుచును స్నానసంధ్యావందనాద్యావశ్యకకర్మలోపము లేకుండ శ్రావణ శు ౧౨ ల వఱకు గడపి ౧౩ గురువారమునఁ ద్రయోదశవత్సరబ్రహ్మచారి నొకని దగ్గఱకుఁ జేర్చి క్షౌరాదికము సర్వము నిర్వర్తింపఁజేసి ప్రైషోచ్చారణ మంత్రోపదేశపూర్వకముగా సచ్చిదానందాభినవశంకరభారతియను యోగపట్టమునొసంగి విరూపాక్షపీఠసామ్రాజ్యమునఁ బట్టభద్రులం గావించిరి. మఱియు నయ్యహమున జరుగనగు సన్న్యప్రదానాదికమంతయు సక్రమముగా సమాప్తిఁజెందుటయు మఱునాఁడు సాయంకాలమునకు మౌనముద్రవహించి యమావాస్యా మధ్యాహ్నమున నాత్మలో నైక్యమందిరి. అంత నగ్రాధికారులగు గోళ్ళపల్లి లక్ష్మీనరసయ్యగారును రాయచూరి సుబ్బయ్యగారును బూర్వపు దివానులగు జాజాల వెంకటస్వామిగారును మహావిభవముతోఁ దత్సమాధిని సదాశివునిపేటకు

సమీపగతమగు వేనికేపల్లియందు విరూపాక్ష మకీయాగ్రహారమునే చేయించి యథావిధి నారాయణబల్యాదికమును నడిపించిరి. శ్రీవారి యారాధనమున శిష్యులగు బ్రాహ్మణు లనేకు లర్చితులై మృష్టాన్న భోజన వస్త్రమాల్య కనకాభరణాదులచేఁ గడుంగడు సంతోషితస్వాంతులైరి. ఈవల బ్రాహ్మణులకేకాక యా ద్వాదశాహస్సున సదాశివుని పేటలోను జతుర్దిగ్వర్తి సమీపగ్రామములలోనుంగల పండాలుగ దగ్గఱనుండి పిలిపించి వర్ణమునకొకచోట వంటలుచేయించి యందఱకు సన్నదానము గావించి యార్యాధికారు లత్యంతము శ్లాఘాపాత్రులైరి. శ్రీకృష్ణస్వాములవారు తాలుకగుటచేతను బ్రాక్తనస్వాములు సిద్ధిఁబొందుట వలనఁగలుగు పరిశ్రమాదిక మింకను వీఱకుండుటచేతను సదాశివుని పేట జనుల కేయింకను స్వర్ణసైకతలింగాభిషిక్తతీర్థప్రాశన విద్యాశంకరాది వివిధదేవతాదర్శన వందనాదిక భాగ్యము గలిగియున్నది. స్వాములవారి విద్యాభివృద్ధికి భంగమువాటిల్లనివిధమున దేశసంచారమున కుపక్రమించి విద్యాపీఠకార్యములు నిర్వర్తింపఁబడఁగలవు.

## —* పాకయాజిగారి ప్రల్లదములు *—

పా॥ జిగారు నన్నుఁగూర్చి ప్రసక్తములు కానిప్రలాపములు బహుధా ప్రసంగించి యున్నారు. వానినెల్ల వారలే వారిని శిక్షించుచుండుటంజేసి యిపుడు వ్రాయుటకు ప్రయత్నింపను. పండ్లూడుటలు చండ్లుజాఱుటలు మున్నగు వ్యక్తవయోధర్మముల వర్ణించుట వారి యాజన్మసిద్ధమైన దుర్గుణము. పుట్టిననాఁటిబుద్ధి పుడకలతోఁగాని పోనేరదు. పాఠకులకుఁ బరమాసహ్యముగలిగించు నప్పని పా॥ జిగారికే వదలి ప్రకృత మనుసరింతును.

వీరు "మా చినమాంతాచార్యు లొక్కరే పీఠాధిపత్యమునకాశించి సన్యసింపలేదు. మీ ప్రకృతపుష్పగిరిపీఠాధిపతులును నట్టిరే" యని ప్రత్యధిక్షేపించుచున్నారు. ఇదియెవరు కాదనిరి? ప్రకృతపుష్పగిరిపీఠాధిపతులే కాదు. ప్రాక్తనతత్పీఠాధిపతులు పలువురును. వారే కాదు. సకలపీఠాధిపతులును దదభిలాషతోడనే సన్యసించుచున్నవారలు. కాని యందొక్కరితోడను జినమాంతాచార్యస్వాములవారెనగారు. బ్రహ్మచర్యాశ్రమమునుండి సన్యసించినవారె పలువుండి. కొందఱు గృహస్థాశ్రమమునుండికూడ సన్యసించినను సంతానవంతులయియో కాకయో తదాశ్రమకార్యములఁ జాలవఱకు నిర్వర్తించి జాయల నేడిపింపకుండ నున్నవారు. అందులకుఁ బెదమాంతాచార్యులవారే నిదర్శనము. వారి నెవరెందుల కాక్షేపింతురు?

చినమాంతాచార్యుల చేష్టలు తిలకించి యెవరెంత తీసివేసినను బెద్దమానిసికీతి ననుసరించి నేను దగుకీతి హితముచెప్పియుంటిని. అది విషమైనది. పా॥ జిగా రదియే

పట్టుకొని ప్రల్లవములు వ్రాయఁగడంగిరి. యతులనియు విద్వాంసులనియు భ్రమించితి నిగాని బా॥ జిగారెవరంటే పతితశిష్యునిద్వారమున హితవచనమే యెదుటవారుగునని యెంచ నైతిని. శ్లో॥ దుర్జనం కాంచనం భేకిం దుష్టస్త్రీం దుష్టవాహనం ఇక్షుఖండాన్ తిలాన్ శూద్రాన్ మర్దయే ద్గుణవృద్ధయే॥ యను నీతిరీతి యిట్టిపట్ల ననుసరణీయమనునది యిప్పుడకే తెలియవచ్చెను. నేను జెప్పిన హిత మెయ్యది? బా॥ జిగారు స్మృతమైన శ్రుతిధర్మముల బ్రతికించుచున్నట్టే చినమంతాచార్యులవారును గుంటూరు పురంబున భాష్యప్రవచనముచేయుచు నాస్తికజనమనంబుల రంజింపఁజేయుచుండ విద్వాంసులని కొందఱు చెప్పుచున్నారు కావునఁ దమ వైదుష్యాదులవలన వారల సుముఖులఁ జేసి కొనఁగలిగినను జనసామాన్యమును దమవైపునకుఁ ద్రిప్పుకొనలేరని. ఏనికిఁ బా॥ జిగారేమేమో వ్యాఖ్యానము మొదలుపెట్టిరి. ఇందలి యభిప్రాయము మంతాచార్యులవారు గొప్పవారిని దమ నయిపునకుఁ ద్రిప్పు కొందురు కాని కొలఁదివారిని ద్రిప్పుకొన లేరని యఁట. కృత్రిమత్వాభిమత్వములతో పాటుగా సభక్తత్వము గూడ మాంరశబ్దార్థముగా గ్రహించిన మేటి కెట్టి యభిప్రాయము లేని యగును. ఎన్ని వ్యాఖ్యానముల నేని చేయును. సామాన్యశబ్దము జాతివాచకమనునది విద్వద్వేద్యము కాని యీవాచాటున కేమి తెలిసెడిని గామశబ్దమున కెన్ని విధములైనది తెలియనివారు మీమాంసాభాష్యములు చదివి శ్రుతిధర్మముల బ్రతికింపబయలు వెడలినప్పు డెట్టియర్థము లేని చెప్పుదురు. జనసామాన్యశబ్దమునకు జనత్వావచ్ఛిన్న జాతియందు శక్తియగుట యెఱుంగలేక మూర్ఖులని వ్యాఖ్యానముచేయుచు నామూర్ఖులు గొల్లపూడి లచ్చన్న సోమయాజి యభినవసరస్వతీ పత్రికాధిపతి శంకరమంచి లక్ష్మీనారాయణశాస్త్రి చెరుకూరు మట్టిపూడి దాపట్ల మంగళగిరి గుంటూరు నర్సారావుపేట గోరంట్ల మున్నగుగ్రామముల వారని జాబితాయిచ్చిన యీపుణ్యజను నేమిచేసిన నేమిపాపము. మాటిమాటికిం "బతితులైన గింజుపల్లి చక్రియ్యాగా" రని పేర్లు వినోరుమాయించుటకుఁ బుష్పగిరిపీఠ శిష్యబృందమువారు ప్రయత్నింతురుగాక. పైనిగనఁబఱచిన జాబితాలోఁ జేరినవారందఱు మూర్ఖులుగాకయుఁ బ్రాజ్ఞులుగాకయు జ్ఞానలవదుర్విదగ్ధులై యున్నవారఁట. అందుచేతనే చినమంతాచార్యుల వైదుష్యమునకు లొంగరఁట. చినమంతాచార్యులచేత నే చిరకాలము పఠింపఁజేయు శక్తిగలవారలే యందుఁ గొందఱున్నవారు. అట్టిధట్టులకు వీరివైదుష్య మేమిలెక్క? బా॥ జిగారిచ్చిన పైజాబితానుబట్టి చినమంతాచార్యుల వైదుష్యమునకు లొంగనివారును వారు మాకు గురువులు కారని వ్రాయువారును నెన్ని శతములుండునో యెఱుంగనయ్యెడు. వీరందఱును బా॥ జిగారిదృష్టికి మూర్ఖులైన నగుదురుగాక. ఇంకఁ జినమంతాచార్యుల వైదుష్య మెంతదో దానికి లొంగిన మూర్ఖులెవరు

(గొప్పవారు) ఎందఱుందురో కనుఁగొందము. చినమాంతాచార్యులవారి సంస్కృతము చిన్ననాఁడు హూణభాషతో సమ్మేళనముఁజేసి స్కూలులోఁ జదువఁబడినది. పరివ్రాజకులైన తరువాత బనారసుకుఁబోయి భాష్యములు పఠించిరి. ఇఁక నాంధ్రభాషలో వారికెంతపాండిత్యమున్నది, వారియొద్ద మీమాంసాభాష్యమే వెళ్ళఁజదివిన సా॥ జీగారి పాండిత్య మెంతదైనది, వీరివ్రాఁతలఁ దిలకించువారికిఁ దెలియుచునే యున్నది. ఇంగ్లిషులో బియే చదివిరి. సా॥ జీగారు పేర్కొనిన వీరి సంస్కృతాంధ్రాంగ్లభాషాపాండిత్యమిట్టిది. అంతలోనే యనేకుల కనేకపర్యాయములు ప్రస్థానత్రయమును నుపనిషద్భాష్యములను వేయేల విద్యారణ్యమును బాఠముచెప్పియుండుటయుఁ గాండత్రయసూత్రములను విమర్శించి విమర్శనలను వ్రాసియుండుటయు బ్రహ్మర్ష్యదివ్యజ్ఞానసామాజిక మతములను జీల్చిచెండాడియుండుటయు నిట్లు లోకైకపూజ్యులై సా॥ గారికి భాష్యప్రవచనము గావించుటయు వీరు వారిని స్తుతించుటయు వీరి ( సా॥ జీగారి వ్రాఁతవలనఁ దెలియవచ్చుచున్నది. వీరియొద్ద మీమాంసఁజదివిన యీ సెనపురక్షు వీరభద్రపాకయాజిగారే శికింద్రాబాదు మహబూబు కాలేజి పరిత్యక్తప్రధానాంధ్రోపాధ్యాయపదవిభ్రాజియు సంఘసంస్కారదుర్వాదనిర్వాపణదీక్షాబద్ధకంకణకరవిరాజియు శ్రుతిధర్మరక్షణైకదీక్షాపరతంత్రధార్మికానుగ్రహ పరిభ్రాజియు శ్రుతిధర్మసంజీవన్యధిపతిపదవీసంరాజియు శివానుగ్రహవిరాజియు నైయుండ వీరు తాదృగ్విశేషణవిశిష్టుల గుట యొకవింత గాదు. సా॥జీగారు సికింద్రబాదు మహబూబు కాలేజి ప్రధానాంధ్రోపాధ్యాయత్వమును బరిత్యజించినను దత్పదవిభ్రాజిత్వము నింకను బరిత్యజింపలేకయున్నవారు. ఏమీ యీయపేక్ష! ఇంతిసంఘసంస్కారదుర్వాదనిర్వాపణదీక్షాబద్ధకంకణకరవిరాజి మొన్న గుంటూరులో నస్పృశ్యతాఖండనముచేయుచుఁ దన్మండనముఁజేయవచ్చిన దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారి ప్రశ్నలకుఁ బ్రత్యుత్తరము చెప్పలేక యవమానితులై బెల్లముకొట్టినరాయివలె నోరుమూసికొని యేలకూర్చుండిరో పాఠకులు పరిశీలింతురుగాక. ఎంతదురహంకారపూరితుఁడును నెంతసర్వజ్ఞంమన్యుఁడును గాకున్న నిట్టిబిరుదములు దగిలించుకొనఁడు. ఒకరుపెట్టి పిలుచునవి బిరుదములుగాని కలముఁ గాగితముఁ జేతనున్నదికదా యని యధికారమునుమించిన బిరుదములు ధరించుటవలని ఫల మిసుమంతయుం గానరాదు. ఎవనికివాఁడు డిండిమాచక్రవర్తి ననీ కూడ వ్రాసికొనవచ్చును. అట్లు లోకులు వాడినవాఁడుగాని యయ్యది సార్థకము గాదు. అజాగళస్తనములంబోలెఁ దన కేయిట్టిబిరుదములు దగిలించుకొనిన సా॥ జీగారు తనకునచ్చినగురువుగారినిఁ దాదృగ్విశేషణవిశిష్టులఁజేసి పొగడుట కేలవెనుదీయుదురు ? ఇట్టివ్రాఁతల రచించిరే లక్ష్మణసోమయాజిగారు "శ్రుతిధర్మసంజీవని చినమాంతా

చార్యుల వందిమాగధులపగిది భళీభళీయని స్తుతించుచున్న" దనుటయు దానికిఁ బా॥ జీగారు కనువెట్టుఁజేసి వారిని బ్రాహ్మణబ్రువులనుటయు సంభవించినది. వీరంతేనుతించినను వారి పాండిత్యము ప్రాజ్ఞులెఱుంగలేకయుండలేదు. వారి భాష్యప్రవచనమునకును స్కూళ్ళలోని పిల్లవాండ్రకుపాధ్యాయులుచెప్పెడి పాఠములకును భేదముండదని వినివచ్చిన విద్వాంసులు చెప్పుకొనుచునే యున్నవారలు. వీరుగుంటూరుఁలోఁ బ్రవేశించి యిట్టి ప్రవచనములు చేయ మొదలిడుటయు నలుగురో యైదుగురో మొదలు చదువుచువచ్చిరి. ఇంతలో "శ్రీశృంగేరీ శ్రీవిరూపాక్ష సంస్థాన శ్రీపీఠ" సామ్రాజ్యమునఁ బెదమాంతాచార్యులవారిచేఁ బట్టాభిషిక్తులైరి. అందుచే నందఱివైనను నగకారిను వెఱఁగిపోవుచును. సామాన్యులువచ్చి పురాణముచెప్పుచున్నను శ్రవణకుతూహలులై జనులుచనుదెంచుట సదాచారము. అట్లు వీరు భాష్యములుప్రవచించుట ప్రకటితమైనకొలఁదిఁ బలువురుఁ బఱతెంచుచువచ్చిరి. జగద్గురుత్వసామ్రాజ్యమునకుఁ బట్టభద్రులగుటచే శ్రోతల కందఱికిని జుట్టుకు రెండురూపాయలవంతునఁ జందావిధించిరి. అట్లు చందాయీయనివారిని రావలదనిరి. అందువలన గుంపులుగుంపులుగావచ్చువారిసంఖ్య తగ్గిపోయి నలుబదియేఁబదిమందికి దిగవలసివచ్చెను. అట్టివేతనప్రదాతృశుశ్రూషువులును నీవు ప్రతిక్షణమును గావించు మల్లాదిరామకృష్ణవిద్వచ్చయనులయుఁ బుష్పగిరిపీఠాధిపప్రముఖులయుఁ గృష్ణకర్ణాలములగు దూషణముల మూలమున నసహ్యపడి పోమానుకొనిరి. రామకృష్ణచయనులవారిని భాష్యమును విక్రయించుకొని బ్రదుకుచుండిరని బహువిధముల దూషించిన చినమాంతాచార్యులే జీతములుతీసికొని భాష్యములు ప్రవచించుట శోచనీయవిషయము. రామకృష్ణచయనులవారు పలుమందిశుశ్రూషువులకు భాష్యములు ప్రవచించి బహూకరింపఁబడుచుండిరికాని జీతములుపుచ్చుకొనుటలేదు. అట్టిభృతాధ్యాపకత్వమునకుదిగినది చినమాంతాచార్యులవారే. అదియట్లుండనిండు. గుంటూరులో వీరివేతృత యెంతమందిగొప్పవారిని లోఁగదీసికొనుచున్నది యీపురమం దనుదినముఁ బ్రచురీక్రియమాణములగు కరపత్రములే వేనోళ్ళఁ జాటుచున్నవి. అందుఁ గొన్నింటిని క్రిందఁ బొందుపఱుచుచున్నవాఁడను.

## హెచ్చరిక.

ఈపురమున యశశ్శరీరులగు గుంటూరు చలమయ్యగారి సత్రములో దిగియుండి భగవద్గీతా కాలక్షేపము జేయుచున్న శ్రీ కల్యాణానంద భారతీ స్వాములవారు **14-7-24** సాయంత్రం చర్చించుచు యీవిధముగ నుడివియుండిరి.

"ఇది గాంధి, తిలక్ ఆర్గ్యుమెంటుగాదు. కల్యాణానంద భారతీ ఆర్గ్యుమెంటు (వాదము) మయిన్డ్ దట్ (జాగ్రత్త తెలుసుకోండి)". వారియుపన్యాసములో తిలక్,

గాంధి మహాత్ములనే గాక మహాపురుషులనుగూడ తూలనాడుచున్నారట. ఇట్టి లోక పూజ్యులను నిరసించినందులకు శ్రీవారు ప్రజలకు యుత్తరవాదులై యున్నారు.

గుంటూరు,
15—7—24.

దరిశి చెంచయ్య
పోలిశెట్టి ఆదినారాయణగుప్త

## హెచ్చరిక.

మేము 15 వ తేదీన ప్రకటించిన కరపత్రమును చూచి శ్రీకల్యాణానంద భారతి (గంటె కామయ్య) 19 వ తేదీ సాయంత్రం గీతా కాలక్షేప సందర్భమున ప్రసంగించుచుండగా సభికులలో నొకరగు శ్రీయుత పెనుగొండ వెంకటరత్నంగారు మీరాకరపత్రికలో వ్రాసిన మహాత్ములను దూషించలేదని చెప్పినచో మేము మీమాట నమ్మెదమనగా “ మేమట్లనము. గాంధిని నావద్దకు రమ్మనుము ” అన శ్రీయుత ఇట్టి కాల రామశాస్త్రిగారు “గాంధిమహాత్ముడు యిక్కడకువచ్చుట సాధ్యమా? అవసరముంటే మీరు ఆరాష్ట్రమునవున్న అద్వైతపీఠమునకు వ్రాసి చర్చించిన బాగుండు ననగా, “ఆపీఠమును మేము రికగ్నయిజ్ చేయలేదు. (అంగీకరించము) ఆసేతుహిమాచలపర్యంతము ధర్మానికి నేనే జవాబుదారి. నావద్దకువచ్చి వాదించకపోతే ఆగాంధీను (మహాత్మాగాంధి) యీగాడిదె (ఆదినారాయణగుప్త)ను దేశమునుండి వెళ్లగొట్టమ్మనమను” అని దురహంకారపూరితుడై జవాబు చెప్పియున్నారు.

వీరియత్యాశ్రమస్వీకారము, అద్వైతమతోద్ధారణ పరదూషణలతో క్రియారూపము దాల్చుచున్నది. సర్వదేశస్థులు, సర్వమతస్థులు...పూజించుచున్న మహాత్మ గాంధిని దూషించినందులకు “ది టెర్రిర్ ఆఫ్ ది హూస్ ”అను బిరుదాంకితులమని చెప్పుకొనువీరి నియేబిరుదముచే బహూకరించవలెనో పండితులాలోచింతురుగాక! వీరిపై అన్ని ప్రాంతములనుండియు ప్రకటింపబడుచున్న కరపత్రములను, అభినవసరస్వతి మొదలగు పత్రికలలోని వ్యాసములను వీరు చూచుటలేదుగాబోలు.

గుంటూరు

పోలిశెట్టి ఆదినారాయణగుప్త,

## చెంపదెబ్బ లెవరికి?

శ్రీకల్యాణానంద భారతీ స్వాములవారు వరంగలుపట్టణమున నుపన్యసించుచు యీవిధముగ నుడివియుండిరి.

“కలియుగములో క్షత్రియ వైశ్యులు లేరు. అథవా నామమాత్రమున్నను వారికి శ్రౌత్యధి (వేదాధి) కారములేదు”. ఈసంగతులను నాచే రచియింపబడి 1923 సంవత్స

రములో ప్రకటింపబడిన "యతిధర్మబోధిని" యను గ్రంథంబున వ్రాసినదాని విషయమై కొందరు ప్రశ్నింపగా శ్రీకల్యాణానంద భారతీస్వాములవారు తానట్లు జెప్పలేదనియు సుబ్బారాయగుప్త నావద్దకు వచ్చినట్లయితే జుట్టుపట్టుకొని రెండుచెంపలు వాయించె దననియు జెప్పినట్టుల రూఢియగువార్త దెలియుచున్నది. గ్రంథమంతయు యీర్ష్యాసూయముతో నిండియున్నది. నేనాసమయమున గ్రామములో లేకపోవుటవలన యీవిషయమునందలి సత్యమును వెలిబుచ్చవలసినదిగా నన్ననేకులు గోరియుండిరి. పైవిషయమును నేను స్వయముగా విని వ్రాసినదిగాని ముందెన్నడో వీరు గుంటూరులో గీతా కాలక్షేపము జేయుచు వర్తకులప్రాపకమును సంపాదింప ప్రయత్నించుచున్నారని వ్రాసినది గాదు.

హిందూదేశమునకంతకు తానే గురువనియు అన్నిమతములపై తాను (ఛాలెంజి) (సవాల్) చేసితిననియు, అవసరముంటే తనపై డిఫర్మేషన్ తెచ్చుకోవచ్చుననియు జెప్పుచుండు వీరు, నాపుస్తకమును సంవత్సరము నాడు జూచితినని జెప్పుచు ఎందువలన నాగ్రంథమును ఖండింపలేదు? ఎందువలన డిఫర్మేషన్ తెచ్చియుండలేదో? చెంపదెబ్బలెవరికి? సత్యమును ప్రకటించిన నాకా? లేక వర్తకుల డబ్బు తినుచు, ఒక్కొక్కచోట వైశ్యులు కలియుగములో లేరని జెప్పుచు, కొన్ని చోట్ల నగరపీఠస్థితులనుబట్టి తానట్లుజెప్పలేదని అబద్ధములాడుచు, తనది యత్యాశ్రమమని జెప్పుకొనుచు, తదాశ్రమమునకు తగనియాచారములను నవలంబించుచు, ఎవరేని ప్రశ్నించిన క్రోధోద్రేకముగ జవాబుజెప్పుచు; ఆత్మస్తుతి పరనిందలజేయుచు, లోకోత్తర పురుషులగు మహాత్ముల దూషించుచు మతోద్ధరణకు బదులు మతకలహమును గలిగించు శ్రీకల్యాణానంద భారతికా? చెంపదెబ్బలెవరికి? ప్రజలారా! ఆలోచించి నిర్ధారణజేయుడు.

గుంటూరు,

గ్రంథి వెంకటసుబ్బరాయగుప్త.

## సహనములేని స్వామి

...... కల్యాణానంద భారతీస్వాములవారు ఉద్రేకపూరితులు, అసహిష్ణుతా స్వభావులు. భగవద్గీతలోనేగాక తదితర శాస్త్రములందును మంచి పండితులు. కాని వీరి అసహిష్ణుతాస్వభావము గుంటూరు పురములో చాలాగందరగోళమును గలిగించుటకు హేతువయ్యెను. తామిచ్చు యుపన్యాసములలో నొకానొక సమయమున గంధిగారిని గాడిదెయని స్పష్టముగ వ్యక్తీకరించిరి. దయానంద సరస్వతి, స్వామి శ్రద్ధానంద, లోకమాన్య తిలకు తదితర హైందవ నాయకులు వీరి దృష్టిలో అత్యల్పులు.

మాటిమాటికిని "నీకుమాపైకోపకారణ మేదియైన యున్నయెడల కోర్టుకువెళ్లి పరిష్కరించుకొను" మని నీరుగారించు సూచననుబట్టియే వీరి ఆధ్యాత్మికశక్తి యెట్టిదో సులభముగా గ్రహించవచ్చును. మానస ప్రపంచమున వీరు గొప్పవారుగావచ్చును. కాని వీరి దురభిమాన భూయిష్టములగు మాటలును, నిరసనా స్వభావమును వీరు ధరించు కాషాయవస్త్రముల గౌరవమునకు కళంకమునుదెచ్చుచున్నది కావున వీరు కాషాయ వస్త్రముల నెంతత్వరలో విసర్జించిన అంతమేలు. వీరి చర్యలు పట్టణమున నల్లకల్లోలముగజేసి ప్రజల తీవ్ర కోపదృష్టికి కారణమగుటవలన వారిని గురించి మాపత్రికయందు వ్రాయవలసివచ్చినది. వారు సన్యాసులు. వారికి భూదేవికిగల యోర్పును, మృదుసంభాషణాశక్తియు నుండవలెను. ఏమాత్రము కోపముండకూడదు. గాంధిగారితో గాని, తిలకుగారితో గాని శ్రద్ధానంద స్వామితో గాని లేక యేయన్యునితోనయినను వీరికి అభిప్రాయభేదము లుండవచ్చును. కాని అంతమాత్రముననే యితరులను దుర్భాషలతో తిట్టుట వారి యత్యాశ్రమమునకే భంగము గలిగించుచున్నది. తమ శిష్యులిచ్చు స్వల్పధనమును అనవసరమగు డిఫర్మేషన్ కేసులతోను లేదితర నిరుపయోగములగు పనులయందును వెచ్చింపక వారెవరి ద్రవ్యమును దినుచున్నారో అట్టిప్రజలకు మేలొనర్చు తమ తీవ్రసంభాషణల నించుక తగ్గించుకొనిన మంచిదని విన్నవించుచున్నాము. అట్లుజేయుటవలన ప్రజాసమ్మకము తమపై హెచ్చును. వారట్లుజేయుదురా ? దానికి ప్రతిధ్వనియే జవాబు యిచ్చుగాక !

నవయుగ (గుంటూరు జిల్లాసంఘ కార్యదర్శియగు శ్రీ గోవిందరాజు కృష్ణారావుగారిచే ప్రకటింపబడు ఆంగ్లవారపత్రిక.)

స్వా॥ జీ గారి పైజాబితాలోఁజేరిన యస్మదాదులమందఱము సజ్జనులముఁ బ్రాజ్ఞులముఁ గాని జ్ఞానలవదుర్విదగ్ధుల మైన నగుదుము గాక, మేమందఱమును దూషణపత్రికా పతులము. ఈపైకరపత్రికాపతుల నేతరగతిలోఁజేర్తురో తెలియకున్నది. తెలియకేమి? వారిని రౌడీసులోఁజేర్చి యొకపత్రిక ప్రకటించిరఁట. ఇట్లుప్రకటించి పాపము స్వా॥ జీగారు సాదరశాస్త్రప్రయోగమునకుఁ బాత్రులై ప్రచ్ఛన్నరూపమునఁ బ్రవర్తించుచున్న వారఁట. పాఱిపోయినను పైపత్రికలు ప్రచురించినవారలు బయటికి లాఁగకమానరు. అతిశీఘ్ర కాలములోనే యదియుఁ దటస్థించెదు, ప్రభుత్వమువారి న్యాయస్థానములయందే ప్రదర్శింపఁగలము.

ఇఁక "శంకరమంచిలక్ష్మీనారాయణశాస్త్రిగారి వింతవాదమును నించుకవిమర్శించి కొందము రం"డని మనస్వా॥ జీగారు జనులం బిలుచుచున్నవారు. అందులకు లక్ష్మీ

నారాయణశాస్త్రియే మోహరింపఁజేయుటకై నేను నా సహాయము నొసఁగితిని మానిక. కర్ణపాలెము సూర్యనారాయణగారను వృద్ధులు మాపక్షమువారఁట. వారు "సచ్చిదానందశంకరభారతీ (కనకదండి) స్వాములవారు మాంతాచార్యులపై మున్సిఫ్ కోర్టులలోఁ తెచ్చిన వ్యాజ్యములు రెండును గొట్టుపడిపోయిన"వని వ్రాసియుండిరఁట. అగిమాఁజియు "నా కేసులను మాంతాచార్యులే యోడిపోయినా"రని లక్ష్మీనారాయణశాస్త్రి వ్రాసియున్నాఁడఁట. ఈవ్రాయుట పరేంగితజ్ఞానము లేకపోవుటచేతనఁట. ఇంగితమన నభిప్రాయము పరశబ్దవాచ్యులిచ్చట మాంతాచార్యులు. జ్ఞానము తెలిసికొనుట. శృంగగిరి పీఠముగూడ స్వపీఠముక్రిందిదని నెత్తిత్తిన పెదమాంతాచార్యులయొక్కగాని యీ సేతు సీతాచలము ధర్మాసనపు నేనేజవాబుదారియని సభలలోఁ జెప్పుకొను చినమాంతాచార్యులయొక్కగాని యభిప్రాయములు లోకమంతటికిఁ దెలిసియుండ లక్ష్మీనారాయణశాస్త్రికిఁ దెలియదను పా॥ జీగారా పరేంగితజ్ఞానశూన్యులు లక్ష్మీనారాయణశాస్త్రిగారా? మాంతాచార్యు లోడిపోయినారని మా లక్ష్మీనారాయణశాస్త్రి యన్న నన్ననాఁడుకాని, లేదు, ఓడిపోలేదు. గెలిచినారు. అయితే నా గెలుపు మేడిపండువలెఁ బైకి మాత్రమే యెఱ్ఱగానుండును. వేగేశ్వరపురనివాసి కాళ్ళకూరి వెంకటరత్నము (శివార్చకుఁడు) సచ్చిదానందశంకరభారతులచే బహిష్కృతుఁడై పెదమాంతాచార్యులవారిచే శుద్ధుఁడుగాఁ జేయఁబడెను. ఆయన బహిష్కృతుఁడైనదాది వేగేశ్వరపుర శివార్చకత్వమునుండి తొలఁగింపఁబడి బుద్ధమమ్ముకొని యేటఁబడ్డచందమునఁ బెదమాంతాచార్యుల శుద్ధపత్రికను నమ్ముకొని వ్యవహారమునకు దిగుటయు

"14 వాదితన్ను 1901 వ సం॥ లో బహిష్కరించినట్లు లొప్పుకొనుచున్నాఁడు మఱియు...1909వ సం॥ లోనే బహిష్కారము తీసివేయఁబడెననియుఁ జెప్పెను. ఈ తీసివేయఁబడుటకు...ఎగ్జిబిటుసీ గాఁ గాను దాఖలుచేసిన శుద్ధపత్రికయాధారముని నమ్మకొనియున్నాఁడు. కాని...రెండవప్రతివాదియొక్క వకీలుపై శుద్ధపత్రిక యిచ్చిన స్వామి (పెదమాంతాచార్యులవారు) శాస్త్రప్రకార మేర్పడ్డవాఁడును బ్రజలందఱి

చేతనొప్పుకొనఁబడినవాఁడును గాఁడనియు, ఏబీలను బంపినస్వామి (సచ్చిదానందశంకర భారతి) సరియైనవాఁడనియుఁ జెప్పను. ఈపై హేతువులచేత బహిష్కారము కొట్టి వేయఁబడినదనుటకు వాదిపక్షమున దాఖలు కాఁబడిన యెగ్జిబిటు సీ లాప్రకారము చెల్లఁదగినదియు సరియైనదియుఁ గాదు. బహిష్కారము రద్దుకానియెడల దేవాలయములలో నప్చకత్వముచేయుట కధికారముండదు. దీనివలన...వాదికివ్యతిరేకముగాఁ దీర్మానింపఁబడినది."

అనియేలూరు సబార్డినేటుకోర్టువారు తీర్మానించిరి. సచ్చిదానందభారతు లోడిపోయినవారు. మాంతాచార్యులు గెలిచినవారు. ఈవ్యవహారములో గెలిచినవారిశుద్ధపత్రిక నోడిపోవుటయు నోడినవారిబహిష్కారపత్రిక గెలుచుటయు నేలసంభవించెనో ప్రాజ్ఞు లరయుదురుగాక. ఇదియునుంగాక శ్రీశైలదేవస్థానధర్మాధికారవిషయమున శింగబలిశెలు పుష్పగిరిపీఠాధిపతులపైఁ గర్నూలుజిల్లాకోర్టునందు నడుపుచున్న వ్యవహారములోఁ బుష్పగిరిపీఠముపై నధికారమున్నవారుంబోలె "మమ్ము నప్లైమెంటుప్రతివాదులుఁగాఁ జేర్పవలసిన" దని నెదమాంతాచార్యులు పిటీషను బెట్టుకొను "రాజమండ్రి సబార్డినేటుకోర్టుతీర్పు పీకోరికేసు విరుద్ధముగానున్నదని యాకోర్టువారు త్రోసివేసిరి. ఇట్టిచో "మాంతాచార్యులే రెండుకోర్టులలోను గెలిచినా"రని మాటిమాటికిం బ్రచురించుట హాస్యాస్పదము. అపీలటుకోర్టులోఁ గూడ వ్యాజ్యముం ద్రోసివేసి రెండుకోర్టులఖర్చులను బ్రతివాదుల కిప్పించుట నిక్కమే కాని యయ్యది వాదిదౌర్బల్యమునుండి ఘటిల్లినది. విరూపాక్షపీఠాధ్యక్షులవలన నధికారమునుబొంది సచ్చిదానందశంకరభారతీస్వామి యావ్యవహారమును నడపియుండె. అట్టియధికార మీవ్యవహారము నడపుటకుఁ జాలదను హేతువుచేతనే త్రోసివేసిరి కాని మాంతాచార్యులు క్రమమైనపీఠాధిపతులని కాదు అందువలననే యాజయం బత్తిపండువంటిదని యనవలసివచ్చినది. అట్లుకాదందురేని పలాశకుసుమసదృశము కానిండు.

ఇదిగాక మొట్టికార్యములకు ప్రతికర్తవ్యతయు(విధానవిధులనుము) కరణాకరణముల గుణదోషములు (పనుల నాచరించినయెడలఁ బారలౌకికలాభము, మానినయెడల నష్టము) చెప్పఁబడునో యట్టిస్మృతులు రాగద్వేషమూలకములు గావు. ఉదాహరణము- శ్లో॥ మృతాహస్తు పరిత్యజ్య చండాలః కోటిజన్మసు ॥ అని నింద కలదుకానఁ బ్రత్యాబ్దికశ్రాద్ధాది విషయకస్మృతి రాగమూలకము గాదు. అటులనే పరాశరస్మృతి ౬ వ యధ్యాయము ౨౮ వ శ్లోకమున చండాలదర్శనే సద్య ఆదిత్య మవలోకయేత్; [చండాలుని జూడఁగనే తద్దోషనివృత్తికై యాదిత్యుని జూడవలయును] చండాలస్పర్శనేచైవ సచేలస్నానమాచరేత్ (చండాలునిముట్టుకొనినయెడలఁ దద్దోషనివృత్తికై సచేలస్నానము చేయవలయును)అని చెప్పఁబడినది. ఇటులఁ జండాలస్పర్శనాదులు పాపదాయకములనియు సచేలస్నానాదులు ప్రాయశ్చిత్తములనియుఁ జెప్పఁబడియున్నందున నీస్మృతులు ద్వేషమూలకములు కావు. పరా ౬ అ॥ ౨౯ శ్లో॥ చండాలభాండసంస్పృష్టం పీత్వా కూపగతంజలం గోమూత్రయావకాహార స్త్రిరాత్రా చ్ఛుద్ధిమాప్నుయాత్ (చండాలభాండముచే స్పృశింపఁబడిన బావిలోని నీరు ద్విజుఁడు పానముచేసినయెడలఁ బాపము ఘటించును-తత్పాపనివృత్తికై గోమూత్రముతోఁ గలిపిన యవపిష్టమును మూఁడుదినములు భుజించినయెడల శుద్ధుఁడగును. పాపావహమనియుఁ బ్రాయశ్చిత్తార్హమనియుఁ జెప్పఁబడుటవలనఁ జండాలురను జాతుర్వర్ణ్యము వారలు తమ వాడుకబావులలోనికి రానియ్యఁగూడదని చెప్పు స్మృతి పాపనివారణార్థమై ప్రవర్తించినది. బృహదారణ్యకశ్రుతి మూలము-ద్వేషమూలకము గాదు. పరా॥ ౧౨ అ ౪౬ శ్లో॥ యుగం యుగద్వయం చైవ త్రియుగం చ చతుర్యుగం చండాలసూతికోదక్యాపతితానా మధఃక్రమాత్ ॥ చండాలునకు ౪ కాండ్లదూరమునను బాలెంతకు ౩ కాండ్లదూరమునను రజస్వలకు ౨ కాండ్లదూరమునను బతితునకు ౧ కాడిదూరమునను దొలఁగి యుండవలెను. "రజస్వ

లాదిదృష్టాంతములు కొందరు పండితులు చూపియున్నారు-ఇది వేఱు కారణముల పైనిలచియున్నది-అయస్కృష్ణతరువు దీనికిని సామ్యము లే"దని శ్రీ శాస్త్రులవారు సెలవిచ్చిరి-పతితున కేకారణము గలదు? శ్లో॥ తత స్సన్నిధిమాత్రేణ సచేలస్నానమాచరేత్ నాత్వా వలోకయేత్సూర్యం॥ మను స్మృతిలో చండాలసాన్నిధ్యము పాపమని చెప్పఁబడినందున నిదియు ద్వేషమూలకముగాదు. ఇటులనే రాగద్వేషములకములుగాని స్మృతుల నెఱుఁగనగును.

ప్రిబల ద్వేషము చేతనే చెప్పబడ్డ నాగలు దోషాపాదకము లనియుఁ దన్నివారణార్థము ప్రాయశ్చిత్తములుఁ జేయవలయుననియు స్మృతికారులు కల్పించిరంటిమేని కల్పనాగౌరవము గలుగును. దానిని శాస్త్రులవారు లంగీకరింపరు. అటుల కల్పనాగౌరవ మంగీకరించిన యెడల "మృతాహాస్తుపరిత్యజ్య చండాలః కోటిజన్మసు" అను స్మృతియు రాగమూలకమనియే చెప్పవలసివచ్చును. అప్పుడు "వేదములు ధర్మశాస్త్రములు నన్నియు రాగద్వేషమూలకములు, స్వప్రతిభయే ప్రమాణ" మను చార్వాకవాదములోనే చేరవలసివచ్చును. అట్టిదుస్థితి మన కెప్పటికిని ఘటింపకుండుఁగాక. "ఇతి "హేతుదర్శనాచ్చ" యను మీమాంసాసూత్ర మునకు విషయమెట్టి దని యడిగెదరో? వినుఁడు, "ఋత్విజ పాటా మీయం వా సోధ్వర్యుఃపత్నీ గృహ్ణాతి" యను నొక స్మృతి వాక్యము గలదు. (జ్యోతిష్టోమక్రతువునందు దక్షిణ యిచ్చు సమయమున యజమాన కుటుంబమువారు కట్టుకొనిన క్రొత్తవస్త్రము నధ్వర్యుఁడు తీసికొనవలసిన)దని దానియర్థము. ఈవస్త్రమునీయని యెడల యజమానునకు దోష మనికాని పుచ్చుకొనని యెడల నధ్వర్యునకు దోషమనికాని చెప్పఁబడి యుండలేదు. మూలభూతశ్రుతియును గనపింపదు ఇది రాగమూలక ము. కనుక నప్రమాణము. ఆ వస్త్రము నధ్వర్యున కిచ్చినను కీయకున్నను క్రతుభంగము లేదని తాత్పర్యము. ఇటులనే పాపములయర్థములును శ్రేయ

స్సంపాదకములును గాక కేవల లోభద్వేషాదిమూలకములగు కొన్ని వాక్యముల కప్రామాణ్యముచెప్పిరికదాయని పవిత్రితాసంరక్షణార్థములగు సాంఘికధర్మముల నిర్మూలనముఁజేయ నెంచుట పాపకార్యము. జుగుప్సితము హేయము.

### ధర్మాధికారము.

సంకీర్ణుఁడగు రథకారునకు నాధానాధికారముగలదని వేదమందున్నది. జైమినిమహర్షియు నిరూపించియున్నాఁడు. నిషాదుఁడు (బోయవాఁడు) అనులోమసంకరుఁడు వాని కొక యిష్టియందుమాత్ర మధికారముగలదు. పంచముఁడు సర్వకర్మబహిష్కృతుఁడుగాన వానికి వైశేష ధర్మమందును నధికారములేదు. ఒకపదమునకు నానార్థములుండవచ్చునని యిదివఱకే నిరూపించినారము.

### వేదము.

ఋగ్వేదే పంచమాష్టకే ద్వితీయాధ్యాయే. ష్టాదశవర్గే ద్వితీయోయంమంత్రః- యఃపంచచర్షణీ రభిని షసాద దమేదమే కవి ర్గృహపతిర్యువా ॥ భాష్యం॥ యోగ్నిః కవిః ప్రాజ్ఞః గృహపతిః గృహాణాం పాలయితా యువా నిత్యతరుణః ప్రః పంచచర్షణీః పంచజనా మనుష్యా నభిముఖం దమేదమే గృహేగృహే నిషసాద నిషీదతి. ఉత్తర వాక్యసమాప్తిః.

సర్వజ్ఞుఁడును గృహములఁ బరిపాలించువాఁడును నిత్యతరుణుఁడును నగునేయగ్ని మనుష్యుల కభిముఖముగాఁ బ్రతిగృహమందును నివసించి యున్నాఁడో యట్టియగ్ని మమ్ముఁ బాపములనుండి రక్షించుఁగాతమని దీనియర్థము. అగ్నియనుదేవుఁడు పంచభూతములలోఁజేరినవాఁడుగనుక సర్వవ్యాపకుఁడై దేవతారూపముచే సర్వజ్ఞుఁడును నిత్యతరుణుఁడును నగుచుఁ బచనాగ్నిరూపమున నందఱుమనుష్యులగృహములలో నివసించి యుండునని చెప్పఁబడిదిన-గృహపతియనఁగా గార్హపత్యధిష్ణ్యమునందు

నివసించువాఁడని యర్థముగాదు-కనుకనే గృహాణాం పాలయితా యని విద్యారణ్యులవారు వ్రాసిరి-పాయిరాజవేయని యింకెంతకాలము సురక్షితముగానుండఁగలవు? కనుకఁ బచనాగ్ని గృహపరిపాలకుఁడు. లౌకికాగ్నికిని వైదికాగ్నికిని నగ్నిదేవతలకును నభేదవివక్షచే సర్వవ్యాపకత్వము చెప్పుట కిటుల దేవతల స్తుతించుట శ్రుతిస్వభావము-"వాత్సప్రిమను" అనువాక్యమునఁ దేత్రాగ్నుల ప్రార్థనామంత్రములలో "దివస్పరి ప్రథమంజజ్ఞే, అగ్నిరస్మద్ద్వితీయం పరిజాతవేదా" ఇత్యాది వాక్యములగ్ని ద్యులోకమందును భూలోకమందును సముద్రమందును నుండునని చెప్పుచున్నవి. దీనినిబట్టి సముద్రములోఁ జేప లగ్నిహోత్రముఁ జేయుననియుఁ గర్మాధికారములేని దేవత లగ్నిహోత్రముఁ జేయుదురనియుఁ జెప్పవచ్చునా? సర్వవ్యాపకత్వమున కీవిధమున స్తుతించెరు-అటుగాని యెడల "కవిః, యువా" యను విశేషణములు గార్హపత్యాగ్నికెట్లు వర్తించును? కనుక లౌకికాగ్ని యందఱిగృహములలోను నుండును-అట్టియగ్నియు నగ్నిదేవుఁడు నొక్కఁడేయనెడి యభిప్రాయమే కాని చండాలురు త్రేతాగ్న్యనుష్ఠానము చేయవచ్చునని కాని చేయవలయునని కాని యీమంత్రము చెప్పఁజాలదు. ఇది విధివాక్యముగాదు "పంచచర్షణీః" అనినప్పుడైదుగురు మనుష్యులను(ఐదుజాతులవారిని)గూర్చి యభిముఖముగాఁబ్రతిగృహమున నుండునని చెప్పినను ద్రైవర్ణికేతరుల నిరవసితానిరవసితులని రెండువిధములుగా విభజించి యైదుజాతులవారని శ్రుతి చెప్పినట్లు సమన్వయము చేయవచ్చును-ఈశ్రుతియందు స్వాతంత్ర్యజాతులని కాని యస్వాతంత్ర్యజాతులని కాని గ్రహించుట కాధారములు లేవు. స్వాతంత్ర్యజాతులు పరమేశ్వరునివలన నైదును నేర్పఱుపఁబడినవంటిరేని ఋగ్వేదాంతర్గతమగు పురుషసూక్తమందు నాలుగుజాతులే చెప్పనేల? అయిదవజాతియొక్క యుత్పత్తిస్థానముగూడఁ జెప్పఁబడలేదు. కొన్నిస్థలములలో స్వాతంత్రజాతులు నాలుగును సంకీర్ణజాతి యొకటియుఁ గలిపి యైదింటిఁగా లెక్కించుట గలదు.

మఱికొన్నియెడల సంకీర్ణుల నందఱిని గ్రహింపక కించిత్కర్మాధికారముగల నిషాదునిగాని రథకారునిగాని సంఖ్యాపూరకునిగాఁ గొని "పంచచర్షణీః, అనియు, "పంచక్షితీః" యనియుఁ జెప్పుటగలదు. కనుక నే విద్వాంసులు తదనుసారముగా సకలశ్రుతిస్మృతివిరుద్ధముగా వ్యాఖ్యానముఁ జేసిరి. ఋగ్వేదము 3 వ యష్టకము 4 వర్గము 5 వ మంత్రము॥ మిత్రాయ పంచ యేమిరే జనా అభీష్టిశవసే సదేవాన్ విశ్వాన్ బిభర్తి ॥భాష్యం॥ పంచజనాః నిషాద పంచమాశ్చత్వారోవర్ణా అభీష్టిశవసే శత్రూణా మభిగంతృబలయుక్తాయ మిత్రాయ యేమిరే హవింష్యుద్యచ్ఛంతి, సతాదృశోమిత్రః విశ్వాన్ సర్వాన్ దేవాన్ బిభర్తి స్వస్వరూపతయా ధారయతి॥ మహాబలసంపన్నుఁడగు సూర్యునకు నాలుగు వర్ణములవారును నిషాదుఁడును హవిస్సులనిచ్చుచున్నారని యర్థము. నిషాదుఁడన బ్రాహ్మణునకు శూద్రస్త్రీయందుఁ బుట్టినవాఁడు. అనులోమసంకరుఁడు. ఇతనికిఁ గొన్నికర్మములయం దధికారముగలదు. ఇట్టియర్థముసంభవించుచుండ శ్రుతిస్మృతినిషిద్ధుఁడగు చండాలునకు సంధ్యావందన హవిఃప్రదానాద్యధికారమీశ్రుతిచేఁజెప్పఁబడెననుట కేవలాసంగతము. శ్లో॥ బిభేత్యల్పశ్రుతాద్వేదో మామయం ప్రతరిష్యతి। ఇతిహాసపురాణాభ్యాం వేదం సముపబృంహయే॥ త్తని పురాణవచనముగలదు, కొలఁదిగాఁజదువుకొన్నవానింజూచి వేదము తనకపార్థముగల్పించునని భయపడును. ఇతిహాసపురాణములతో వేదార్థము సరిచూడవలెనని దీనియర్థము. ఇతిహాసపురాణములు చండాలురు స్పర్శ్యులు కారనియే చాటుచున్నయవి. వాని కనుకూలముగ శ్రుత్యర్థము సంభవించుచుండఁగా సనాతనధర్మవిముఖులగు జనుల ప్రీతికై యిట్టియసంగతార్థములం జెప్పనేల? బ్రాహ్మణస్త్రీల వ్యభిచారమువలనఁగలిగిన పంచమజాతి యక్కసంఖ్యాకమైన మనపూర్వీకుల కగౌరవము వాటిలునని గ్రహించిన యీపండితులు శమదమాదిసంపన్నులై యరణ్యములలో నివసించి లౌకికసుఖవిముఖులగు మహర్షులు రాగద్వేషోపహతులని చెప్పుట వారినగౌరవించుటయేయని యేల గ్రహిం

పఁగూడదు; హేతుదర్శనాచ్చ యనుసూత్రమునకు విషయము నిరూపించిరో యున్నవారలము. అశనవసనముల కై స్వారాజ్యములభించునను నైహికసుఖప్రీత్యాశచేఁ బారలౌకికములగు ధర్మసేతువుల నుల్లంఘింపఁదలఁచినట్టి పాశ్చాత్యశాసనావాసితులకో సమమగు సమచిత్తతయు భూతదయయు మనపూర్వీకులగు మహాత్ములకు లేదనిగ్రహించుట యసంగతముకాదా; అది కేవలము పాపము.

## ఉపసంహారము.

ఋగ్వేదములో నొక్కమంత్ర మగ్నికిఁబరనాత్మరూపముచే సర్వగృహవ్యాప్తిని జెప్పును. మఱియొకమంత్ర మన్నివర్ణములవారు సూర్యునకు నమస్కరింతురని చెప్పును. ఇందుకు విరోధము లేదు. అందఱును సూర్యునకు నమస్కరింపవచ్చును కేవలమంత్రము "సావిత్ర్యుద్యచ్ఛంతి" యని చెప్పును-అనఁగాఁ దమ యాగానుష్ఠాతృకుల సూర్యునకు సమర్పించుచున్నారని యర్థము-వేదమంత్రములకు నన్నివర్ణముల వారును నియతకాలములలో సంధ్యావందనముచేయునని యర్థముకాదు. పంచయని చెప్పినమాత్రమున నది కను స్వతంత్రజాతులనుట చెల్లదు-స్వతంత్రతాస్వతంత్రత లిచ్చటఁ జెప్పఁబడలేదు-వివక్షానుగా స్వతంత్రజాతులు నాలుగును సంకరజాతి యొకటియుఁగలవు యనుపదముకాని నిషాదునిఁగలిపికాని వచనాంతరవిరోధము లేకుండ సమన్వయముఁ జేయవచ్చును-కనుకనే వేదాంతశాస్త్రము దంతఃకరణ మొక్కటియని కొన్నియెడలను మనోబుద్ధులు రెండని కొన్నియెడలను మనోబుద్ధ్యహంకారములు మూఁడని కొన్నియెడలను మనోబుద్ధ్యహంకారచిత్తములు నాలుగని కొన్నియెడలను వృత్తిభేదమునుబట్టియు వివక్షాభేదమునుబట్టియుఁ జెప్పఁబడినవి-ఈసభాధ్యక్షులు చెప్పినరీతిని బంచములు నిరవసితశూద్రులగుచు నాలుగువర్ణములలోఁ బరిగణింపఁబడినప్పుడు "పంచ యేమి రే పంచచర్షణీః" అనుశ్రుతులలోని పంచసంఖ్యాపూరకులెవ్వరు ?అని రవసితశూద్రులఁ జతుర్థులఁగాను నిరవసితశూద్రులఁ బంచములఁగాను జెప్పవలెఁగదా ? అట్లనే జాతిశూద్రుల నాలుగవవారిఁగాను సంకీర్ణుల

వైదికవారిఁగాను నాడినఁ దప్పేమి ? సంకీర్ణత్వముచేత సాకీర్ణులందఱు నొక తెగయైనను సనులోమసంకరులు యత్కించిత్కర్మార్హులు ప్రతిలోమసంకరులలోఁ గడపటివాఁడగు చండాలుఁడు పంచమశబ్దవాచ్యుఁడు-సర్వకర్మబహిష్కృతుఁడు. ఇటులఁ జెప్పినందువలనఁ బంచములపై మాకు ద్వేషముకలదని యూహింపవలదు- వారు సుఖనివాసములవారై యన్నవస్త్రసమృద్ధిఁ గలిగి చాతుర్వర్ణ్యమునకు వేఱుగా వారివలన నుపకారముఁ గొనుచుఁ దమకు సాధ్యములగు నుపకారముల వారికిఁ జేయుచు నుండుట మా కభిమతము-తత్కాలప్రవృత్తులగు చర్మసంస్కారణము చర్మమయోపానహనిర్మాణము గ్రామసంరక్షణము మొదలగు వానిని మే మభిలషింపము. నవనాగరికులే చెప్పులను కొనుములఁ బెట్టుట మొదలగు పనులచే వారికి నవమానభంగము కలుగఁజేయు చున్నవారలు-ఎట్టిపనులాచరించినవారైనను దోషమునకుఁ దగిన ప్రాయశ్చిత్తములు చెప్పఁబడినవి గాని బ్రాహ్మణుల నిషేధించుటచే మును ద్వేషమూలకములు కావు-ఇటులనే చెప్పవలెను శ్రాద్ధబ్రాహ్మణభోజనాదివిధాయకవచనములుకూడ నానాలోకములవి యని పలుకవచ్చును. ఇష్టాపత్తియుంటిరేని యట్టివారు నాస్తికులగుటచే వారిబోధముతో మాకవసరము లేదు-కరణాకరణములచే గుణదోషగర్హితములగు వైసర్జనీయవస్త్రగ్రహణస్మృతులు రాగమూలకములు కావు- యుష్టిపి కావు-చండాలనిషేధస్మృతులు బృహదారణ్యకశ్రుతిమూలకములు-స్మృతులలో నిషేధింపఁబడిన చండాలురలక్షణములగు బహిర్గ్రామప్రతిశ్రయాపాత్రత్వాదు లిప్పటికిఁ బంచములందుఁ గనుపించుటచే వీరే వారనుటకు సంశయము లేదు.

లింగచక్రధారణాదికములు వ్యవస్థితములు-తాంత్రికులు వానిని ధరింపకపోయిన యెడలఁ దప్పు. వైదికులు వానిని ధరించినయెడలఁ దప్పు-ఆవిధినిషేధముల కర్థవాదములుగలవు-తురుష్కులు సున్నతులు చేసికొననియెడలఁ దప్పు-హిందువు లవి చేసికొనినయెడలఁ దప్పు-ఇటుల వ్యవస్థచేయుటలో బాధకమేమున్నది ? పంచములు మనలోఁ గడజాతి వారుగా లెక్కింపఁబడుటఁ జేసి మతాంతరములోఁ జేరుట నరకప్రదము-తనభర్తవద్ద నెంతటిదారిద్ర్యమనుభవించినను బతివ్రత శ్రీమంతుఁడగు

పరపురుషుని జెందఁగోరునా? అక్కడను వారగౌరవముగనే చూతురు. "స్వధర్మే నిధనం శ్రేయః" యని శ్రీకృష్ణుఁడే యాజ్ఞనొసంగెను- పంచమునకు భగవన్నామసంకీర్తనము దయాసత్యాది సామాన్యధర్మములు భగవదాలయనిర్మాణపూర్వక భగవత్పూజాదికముఁ గృతార్థహేతువులు. తురుష్కులును హిందువులును నొకరిదేవాలయములోని కొకరుపోవరు. ఒకరిధర్మముల నొకరాచరింపరు. ఇటులనే శైవులును వైష్ణవులును బరస్పరవిరుద్ధధర్మాచరణులై యున్నారు. అయినను వీరందఱును గ్రామక్షేమమునకైకాని దేశక్షేమమునకైకాని యత్నించుటలేదా? అటులనే పంచములును మనమును వేఱుగా నుండినను నందఱును దేశక్షేమమునకై యత్నించుట కభ్యంతరముండదు. ఇప్పటిదేశనాయకు లందఱును మేరునగధీరులు. స్వార్థత్యాగులు- దేశమహోన్నతికై పాటుపడు మహాశయులు. అయినను గలికాలవశంబుననో సనాతనధర్మనిరతుల దురదృష్టవశంబుననో విదేశవిద్యాభ్యాసవాసనావశంబుననో వారిహృదయంబులకు నావాక్యంబులు రుచింపవయ్యె. శ్లో॥ పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే యని యాజ్ఞనొసఁగిన శ్రీకృష్ణుఁడే దేశప్రముఖులమనంబుల ధర్మప్రవణములఁ జేయుఁగాత. నిరంకుశప్రభుత్వమువారి నెదిరింపఁజాలక సహాయార్థము దేశప్రముఖులు భగవత్ప్రార్థనము చేయుచున్నవారలు. దేశప్రముఖులు చేయు నిరంకుశధర్మోల్లంఘనమునకు సైఁపఁజాలక సనాతనధర్మాభిమానముగల మేమందఱము సర్వశక్తులుగలిగి ధర్మసంరక్షకుఁడగు భగవంతుని సహాయార్థము ప్రార్థించుచున్నవారము. గుణదోషవిమర్శనశీలురగు సజ్జనులు గుణములను గ్రహించి దోషముల క్షమింతురుగాత. ఈ వ్యాసము పంచమస్పర్శయందు దృఢాభినివేశముగలవారల కుపయోగింపకపోయినను శాస్త్రీయతత్త్వభ్రాంతిగల మధ్యస్థుల కుపయోగించునేమోయని వ్రాయఁబడినది. అస్పృశ్యత్వనివారణమున కెన్నియో ప్రమాణములుగలవని వీరు వ్రాసిరి. అస్పృశ్యత్వనిరూపణమున కింతకంటెఁ బ్రబలప్రమాణము లెన్నియో కలవని వీరలు గ్రహింతురుగాత.

దేసికినంటని వాఁడై యుండును. అయ్యో చిత్రవిచిత్ర పదార్థజాలమంతయు శక్త్యధీనమైయున్నది. దృశ్యపదార్థమంతయుశక్తి దేయనఁబడుచున్నది అట్టిశక్తియే మణిద్వీపాధివాసినియైన యాదిశక్తి యనఁదగును. ఆజగన్మాత బ్రహ్మవిష్ణ్వాదులకుఁ బ్రత్యక్షమై నన్నుఁ బరమాత్మని శక్తిగా గుర్తెఱుఁగుఁడు. పరమాత్మకును నాకును భేదము లేదు. స్థూలసూక్ష్మాద్య వస్థలచే మాయతోఁ నంతట నిమ్నోన్నతముగా నాభాసించుచున్నానని యుఁ బరబ్రహ్మచే వచ్చిన సత్త నని యుఁ జెప్పినట్లును నావిర్భవించిన పరబ్రహ్మశక్తి వలనఁ బరబ్రహ్మయున్నాఁడనియు నాయమ మహానుభావురాలనియు బ్రహ్మవిష్ణ్వాదులు గుర్తెఱింగి యఖండముగా స్తవములను జేసి దివ్యపదములను బొందుటకు సమర్థులైనట్లును దేవీభాగవత తృతీయస్కంధమందుఁ జెప్పఁబడెడిని గాన శాక్తేయులగు నోయద్వైత మహాశయులారా! యిదియే పరబ్రహ్మప్రతిపాదకము. దీనఁదప్ప మఱి యొక గ్రంథమందు గ్రంథముఖ్యాధిదేవతచేఁ బరబ్రహ్మప్రతిపాదన చేయఁబడుట గానంబడదు. ఇందుల కగ్రహారాధ్యక్షులు విష్ణుభాగవత గ్రంథమందు మాత్రము బ్రహ్మనారదసంవాదమునుండి పరబ్రహ్మ యున్నాఁడని తెలియఁబడుట లేదాయని శుకవాగ్రవముల వెడలింపఁ బోదురేమో అటులఁగాదు చూడుఁడు.

భాగవతము, ద్వితీయస్కంధము.

చం॥ అతని నియుక్తిఁ జేసి సచరాచరభూతసమేతసృష్టి నే
  వితతముగా సృజింతుఁ, బ్రభవిష్ణుఁడు విష్ణుఁడు ప్రోచుఁ, బార్వతీ
  పతి లయమొందఁజేయు, హరి పంకరుహోదరుఁ డాదిమూర్తి య
  చ్యుతుఁడు త్రిశక్తియుక్తుఁడగుచుండును నింతకుఁ దానమూలమై,

బ్రహ్మదేవునిచే శక్తిప్రతిపాదన గావింపఁబడినను గ్రంథముఖ్య కథానాయకుఁడును బాంచరాత్రమతాధారమూర్తియు నైన విష్ణు

ష్ణుమూర్తియే పరబ్రహ్మయని నిర్దేశింపఁబడుటనుండి యీభాగవతము వైష్ణవగ్రంథముగాని యద్వైతగ్రంథముకాదు. దేవీభాగవతమే యద్వైత గ్రంథము "అద్వైత శ్రేణి కన్నిగ్రంథములునంగీకార్యములుగదా! భాగవతమును దిరస్కరించినవారలు కారేదా ? " యని పూర్వపక్షముచేయుదు రేమో. అందునకుఁదగుసమాధాన మేమన, సప్తాహాదిమహోత్సవములయందు దేవీభాగవతమే పరసేయము. ఇందులోనుండి యత్కించిదర్థాంశము గ్రహించి శాస్త్రముగా నిర్ణయింపఁబడిన యీగ్రంథము నంగీకరింపఁగగదని మాకక్షుగాదు. "ఆదిత్య మంబికాం విష్ణుం గణనాథఁ మహేశ్వర" మనుశ్లోకమునఁజెప్పఁబడిన పోప్పఁన బంచాయతనపూజచేయుచు నిష్పక్షపాతధీశాలులైవర్తిలునద్వైతసంఘమువారికి మహాపురాణమును నద్వైతగ్రంథమును నగు దేవీభాగవతము ప్రథమ గణనీయమనియు భాగవతాదీతరగ్రంథములు తరువాతివనియు మా యభిప్రాయము.

పూర్వపక్షీయులు "విష్ణుభాగవతము గాయత్రీయుతమైన మహాగ్రంథము-ఎందువల్లఁ బ్రాముఖ్యమీయఁగూడదో తెలుపవలయు" నని ముచ్చటించి యందలి "సత్యంపరంధీమహి" యను నేకపాదగాయత్రిని గనఁబఱతురేమో. త్రిపాదగాయత్రి సంపూర్ణమని మెన్నికలోఁజేరుచు. చతుర్వింశద్వర్ణయుతమైయుండుచు. విష్ణుభాగవతమందైతే నేకపాద గాయత్రికైనను నేడేయక్షరములున్నయవి. పాదమున కెనిమిదేసియక్షరము లుండవలయునుగదా ! ఏడక్షరములతోఁగూడుకొనియున్న మంత్రము వేదమందుశక్వరియనఁబడునని పెద్దలుచెప్పుదురుకాన నిది గాయత్రి యనుటకుఁగూడ నీలులేదు. ఏకపాదమో త్రిపాదమో సప్తాక్షరపాదమో యష్టాక్షరపాదమో యదియంతయు నాఁఖలుండనిందు.

సాధారణముగా మముబోఁటి కించిద్జ్ఞులకుఁగూడఁ దెలియఁద

గిన విషయ మొకటి పరిశీలింపవలసియున్నయది. అది యెయ్యదియందు లేని మనవి చేసెద సావధానమనస్కులరై గుణాగుణవిమర్శకులగు పెద్ద లందఱు సీదాసుని విన్నపము చిత్తగింతురుగాక.

శ్లో॥ యతో భాగవతం త్వేత ద్గాయత్రీమయ మీరితం

శ్లో॥ నగాయత్ర్యాః పరో ధర్మో నగాయత్ర్యాః పరం తపః
నగాయత్ర్యా స్సమో దేవో నగాయత్ర్యాః పరో మనుః
గాతారం త్రాయతే యస్మా ద్గాయత్రీ తేన సోచ్యతే
సాత్రి భాగవతే దేవీ సరహస్యా ప్రతిష్ఠితా
అతో భాగవతస్యాస్య దేవ్యాః ప్రీతికరస్యచ
మహాంత్యపి పురాణాని కలాం నార్హంతి షోడశీం
శ్రీమద్భాగవతం పురాణ మమలం యద్బ్రాహ్మణానాం ధనం
ధర్మాధర్మసుతేన యస్య దితో నారాయణే నామలః
గాయత్ర్యాశ్చ రహస్య మత్రిచ మహద్వీపేచ సంవర్ణితః
శ్రీదేవ్యా హిమభూభృతే భగవతీ గీతాచ గీతాస్వయం
తస్మాన్నాస్య పురాణస్య లోకేన్య త్సదృశం పరం
అత స్సదైవ సంసేవ్యం దేవీభాగవతం ద్విజాః

అను దేవీభాగవతశ్లోకములవలననేమి విష్ణుభాగవతమునకే ప్రాముఖ్యమిచ్చెడి పద్మపురాణోత్తరభాగస్థ

అథవా హవనంకుర్యా ద్గాయత్ర్యా సుసమాహితః
తన్మయత్వా త్పురాణస్య పరమస్యచ తత్త్వతః

మొదలగు శ్లోకములవలననేమి మఱికొన్ని యితరపురాణగత శ్లోకములవలననేమి గాయత్రియన గాతను రక్షించునదియనియు భాగవతము తాదృగ్గాయత్రీమయమనియు నాగాయత్రియే బ్రాహ్మణునకు ధనమనియు సవిశేషముగా నిందబి. ప్రతిష్ఠితమనియు నందువలననే

తక్కటిపురాణములకన్న భాగవత ముత్కృష్టమనియు స్పష్టముగాఁ దెలియవచ్చుచున్నది. అట్టి గాయత్రి విష్ణుభాగవతమునవిశేషప్రజ్ఞులగు విద్వాంసుల కెచ్చటనో యుంచుక దర్శనమిచ్చుచున్నదికాని సర్వజన సులభ మగుట లేదు.

దేవీభాగవతమందైనను తద్గాయత్ర్యనుష్ఠానవిధానమంతయు చేర్పఁబడియుండుట పురాణద్రష్టలకెల్లరకును సువిదితము. తదనుష్ఠానభాగ్యమునకు నోచుకొనని శూద్రుఁడను నేను గాకున్నను దదధికారముగల ద్విజాతు లెల్లరును బ్రహ్మప్రతిపాదకమును ముక్తిహేతువు నగు భాగవతము దేవీభాగవతమేయని తత్పఠనశ్రవణాదు లొనరించుటకుం బ్రార్థితులు. ఏతన్మహిమమంతయుం బెద్దలవలన విని విధ్యుక్త విధిని జేయఁజాలమి బ్రాహ్మణద్వారమునఁ దన్నవరాత్రోత్సవ మాచరింపఁగడంగి భక్త్యుద్రేకమున వర్తించుచు దేవీభాగవతమును గొనియాడుచుండుటయుఁ దూపరాణ్యగ్రహారికులగు బ్రహ్మశ్రీ బిదరుకృష్ణయ్యగారు మహాపురాణము దేవీభాగవతమా విష్ణుభాగవతమాయను నొక చర్చ ప్రారంభించిరి. తదుత్సవాగత విద్వజ్జను లిరుకక్షులై వివదింపఁ గడంగిరి. అందుపై మహావాది పాండురంగశాస్త్రిగారు దేవీభాగవత మహాపురాణత్వ విచారమను నొకవ్యాసము ప్రచురించిరి. తత్సహవాస బలంబుననే యలవడిన యత్కించిద్జ్ఞానముతో నియ్యది విలిఖించితిని. అంతియేకాని భాగవతమందలి ద్వేషబుద్ధిచేఁగాదు. అట్టిబుద్ధిగలుగవలసిన యవసరము లేదు. ప్రదర్శితప్రమాణములనుబట్టి యేతదభిప్రాయము సమంజసము గాఁగనఁబడిన గ్రహింపుఁడు- లేదా మన్నింపుఁడు- శూద్రునకు వీనికి లేఖనమేమని నిందింపకుఁడు. ఇట్లని విద్వద్బ్రాహ్మణులకు విన్నవించుకొని విరమించుచు నీవిషయమై యెక్కువపరిశ్రమచేయుచున్న పాండురంగశాస్త్రిగారిపైననే భారమంతయు వైచుచున్నవాఁడ.

సీ॥ అస్మదీయంబైన యసురసంఘమునందుఁ జూపట్టదటువంటి సుందరాంగి,
వక్షశ్శ్రవస్సంతతీసముదయంబునఁగూడఁ గనుపట్టదటువంటి కలభయాన,
గంధర్వకామినీగణమునందునఁ గేని మనియుండదటువంటి మధురవాణి,
సుమనఃపయోధరాసమవాయమునను మఱి వినియుండ దటువంటి వెలఁదిమిన్న
పతినిమిత్తమొ యర్థసంప్రాప్తికొఱకొ స్వర్గమునఁ గుతియించిరో స్వాంతమున క,
గోచరముకాని వింధ్యమఁ కొండమీఁదఁ దపముగావించుచున్న దాతలిరుఁబోఁడి॥

వ॥ అనివిన్నవించుటయు మహిషాసురుండు శ్రవణమాత్రంబునఁ గామవశుండై తచ్చారులం బురస్కరించుకొని యకుతోభయమై యరణ్యంబున నిద్రించు సింహికడకు సృగాలంబువోలె సైన్యయుతంబుగా సంతోషంబునం జని బలంబుల దూరమందుంచి యాయమతో నిట్లనియె, ౧౪౦

ఉ॥ నీవెరజవ్వనంబునకు నిక్కముగఁ విపరీత మీవ్రతం
బోనలినాక్షి ! కాన విడి యుగ్రతపంబు త్రిలోకరాజ్ఞిక,
మ్మేనసురాధినాయకుఁడ నిద్రనిగూడ జయించినాఁడ, స్వా
ధీనముఁజేసికొంటి విను దేవభుజంగమనుష్య లోకముల్, ౧౪౧

ఉ॥ కావున వారలెల్లరును గాలికిమ్రొక్కి భజించుచుంద్రు నిన్,
దావకదాసుఁడై మనుదుఁ దప్పక నేనును, నాకు భార్యలై
వేవురుభామినుల్గలరు వీరల కందఱ కీవు రాణివై
భావజకేళిఁ దేల్చుచును బద్మదళేక్షణ ! నన్నుఁ బ్రోవుమా' ౧౪౨

వ॥ అనియిట్లువచించుటయు నప్పరమేశ్వరి కోపసంరక్తలోచనయై భర్త్సించుచు

కం॥ "మతిశూన్య ! నను గుమారవ్రతధారిణిఁ గూర్చి యేల వదరద విటులన్,
రతిపతిహతమతివగు నీమృతికయిరే సురలు నన్ను సృజియించి రటుల్, ౧౪౪

కం॥ కావున నినువధియించెదఁ,దావక మనమున నెడేని తలఁపుండినచో
వే వచియింపుము తీర్చెద, నీవిఁక సుఖియింపఁబోవ వీలోకమునన్" ౧౪౫

వ॥ అనినవిని మహిషాసురుండు ౧౪౬

కం॥ "మతిమంచిమాటనుడివితి సరసిజముఖిరో ! కుమార సర్వప్రాణుల్
కరమర్థింతురు కావునఁ బరమప్రియమయ్యె నిటులఁబలుకుట నాకున్ ౧౪౭

తే॥ తపము ధర్మంబు సలుపుట తలిరుఁబోఁడి ! స్వర్గముంగూర్చయేకద సత్యముగను,
దివ్యము లామనుషముఁగు నవ్యభోగములె ముహుర్ముహు రనుభావ్యములును నచట,

తే॥ కాన నన్నింటిలోనఁ బ్రధానమైనయట్టి గాంధర్వమున వివాహంబుచేత

నాత్మనాసంగుము నాకు శుభాననాబ్జ! త్వరగ మున్న న్నమాటను దప్పకుండ" ౧౪౯

వ॥ అని వాక్రుచ్చుచుండ నాదేవి క్రోధమూర్ఛితయై వాని మొగంబునకు నూటిగా శరంబును వదలె, నయ్యది పన్నగంబు వల్మీకంబునుం బోలె వక్త్రవివరంబును బ్రవేశింప, నంత నయ్యసురుం డలయుచుం బర్వతంబు గైరికంబుం బోలె నెత్తురుగ్రక్కి మెల్లమెల్లంగా సవరించుకొని క్రోధవశుండై స్వసైన్యంబునకుం దిరిగి ౧౫౦

ఉత్సాహము॥ "దుష్టురాలైన యీపడంతి దొడ్డ మీశరంబులన్
గష్టపెట్టి చంపకుండఁ గట్టిపట్టి తెండు పొం,
డిష్టపడుచుకొని యటేని యేను బెండ్లియాడ సం
తుష్టినుందువాఁడ దీనితోడఁ బెద్దకాలమున్" ౧౫౧

వ॥ అని యానతిచ్చుటయు యుద్ధదుర్మదులైన తద్దానవులు తీక్ష్ణశరంబుల విసుచుచు నాదేవిసమ్ముఖంబునకుం బరువెత్తిరి, యుద్ధమొనర్పఁ గృతనిశ్చయులై యున్న వారినందఱం గాంచి లీలమై నిశితనారాచంబులఁ బ్రయోగించి సర్వమర్మంబులం బ్రహరింపఁ గొందఱు మరణించిరి, కొందఱు పాఱిపోయిరి, యట్టి రణభగ్నబలంబులం బొడగాంచి దైత్యుండు కోపావిష్టుండై యనేకవిధంబుల శిరంబు గొమ్ములం జిమ్ముకొనుచు శారదాభ్రంబువోలె వెంటవెంట గర్జించుచుం బైకురుకుటయు నద్దేవి త్రైలోక్యవివరంబులఁ బూరించుచు సాట్టహాసకృతస్వనయై హుంకరింపఁ దద్వక్త్రాంతంబునుండి ౧౫౨

సీ॥ బల్లెంబు లీఁకెలుం బట్టి యుగ్రత శత్రుతతిపైఁ గుదు భిల్లతల్లజులును
విండ్ల నమ్ముల నెక్కువెట్టి వేయుటకుఁగా లక్ష్యంబుఁ జూచెడి లావరులును
మొల చుట్టుకొపిన సుప్పదిరెం డుదగ్రాయుధాగ్రల మ్లేచ్ఛనాయకులును
సోద్దంగుండ్లతుపాకు లాడుచుమాపులలోడ బొమతీరిన హూణభటవరులును
నింకను గానస్థితేద్భక్షులును వర్మములను స్థగితమైన మూపులంగ
నరభయంకరులుగ ముకుకంకరులు నాఁగఁ బుట్టి యారెతోడ నెట్టుకొనిరి, ౧౫౩

క॥ "దేవీ! కతమెయ్యదగుయు నసిధయుఁ నొక్కసారియే ప్రయోగింపన్,
మానవులనఁ గాఁ దగుపని కాపించెద మానతమ్ము కరుణించి వెసన్" ౧౫౪

వ॥ అనియిట్లు పలికిన దాని యాయుడ ౧౫౫

క॥ "బలులమని చెప్పెదికాడి ఖలు లీయింద్రారిసైనికప్రవరులు, మా
బలమంతయుఁ జూపింపుడు నిలకున్ వలియుండు వీరి నిపుడ యధేచ్ఛన్" ౧౫౬

వ॥ అని సెలవిచ్చుటయు నానావిధాయుధధరులగు వారు బొబ్బవెట్టుచు వేగంబ రాక్షసబలంబులం దలుముసాఁగిరి, యంత నిది మాది, యిది యితరులది యను జ్ఞానము గూడ లేకుండ నొండొరులకు నాయుధంబులు సంగ్రామంబు ప్రవృత్తంబయ్యెఁ, బదంపడి రక్కసులందఱుం బెరబలంబుల ప్రహారంబులచే జర్జరీకృతాంగులై భంగంబు

గాంచుచు నబ్జలంబులం గమంగొని మహిషుండు కుపితుండై పరుషాక్షరంబులతో నప్పరమేశ్వరి నుద్దేశించి ౧౫౮

ఆ॥ “ అందుగానవనుదు నాఁగితి నిందాఁకఁ ద్రుంపకుండ నిన్ను దుష్టబాల !
కాఁక యింకను ప్రహారంబు,లేకయున్న నెట్లు నీకుఁ దెలియు" ౧౫౯

వ॥ అనిపలికి మహావేగుండై మాటిమాటికి గర్జించుచు విశేషించి కొమ్ములం జిమ్ముటయుఁ గోపంబున నాదేవి యభ్యాశగతుండగు దానవుని పృష్ఠం బధిరోహించె నంతనతండు మహానాదంబుచేసి యంబరమార్గంబున కెగయు నాయుధముచే వీఁపులియయు బిట్టలుచేయఁబడి రుధిరౌఘపరిప్లుతుండయ్యె నింతలోపలఁ గరీశ్వరీశార్దూలసింహమ్మా యొక్కసింహంబు బయలువెడలి సక్రోధంబుగా నిశితదంష్ట్రాగ్రంబుల వాని పక్కం బట్టుటయుఁ గదలమెదలనేరక దానవుండు భయంకరంబుగా నఱచుచు మొదలిడియె నపుడు పురందరాది బృందారకులందఱుం బరమసంతోషంబున నంబరమున స్థితులై

క౦॥ “వీనితలం దెగనేసియు మయిని యానిశితమహాసిచే సురేశ్వరి ! త్వరగ దు
ర్దానవుఁడువీఁడు, కావునఁ బోనీకయుండకొనుముఁ బొలియింపు మెఱుఁగ” ౧౬౦

వ॥ అనివార్యమునుచ్చుటయు దేవి కోపవశయునై బిట్టుబిగిసియున్న వాని కంఠంబునకు ఖడ్గంబు నాడించె, బలిసి కఠినంబై యుండియుఁ దెరగంటులకుఁ గరిచిస్పర్శింపఁ గలిగించుచుం దత్కంఠంబు ఖడ్గఘాతంబున ద్విధాకృతంబయ్యె, నట్లయ్యు నాదానవాధముఁ డప్రతీకారంబును ఖడ్గధారియునై ఖడ్గోద్యోగకరుఁడగు నమ్మహాదేవిని భర్జించుచు బాలార్కసన్నిభంబగు తత్కంఠంబున ఖడ్గంబాడించుచు గారినాశార్తుఁడై శిరోగ్రంబులంబట్టి ప్రహారంబుల్వైచు నంతలో నయ్యసురుండు

సీ॥ “జయ సర్వదేవేశి ! జయ సర్వకామద ! జయ సర్వమానవపూజ్య ! యచింత్య !
జయ సర్వగతే ! జగత్త్రయసుందరి ! దేవి ! జయ త్రిలోకావనసత్ప్రయత్న !
జయ యభక్తవిమోహ ! జయ కృతసంతోష ! జయ కృత్తనిజభక్తసకలకష్ట !
జయ యకుతోభయ ! జయ దైత్యనాశిని ! జయ సర్వదుర్గసంఘదమన !
సృష్టివీవు పరవు శ్రీవి వాగ్దేవివి, క్షుధవు ధృతివి మతియు స్వాహవగుదు,
కానఁ బ్రాణములను గాపాడు కరుణించి, పాదపద్మములను బడుచునుంటి, ౧౬౨

క౦॥ నేను హిరణ్యాక్షాసుర సూనుండ, మహాబలుండఁగూ, దుర్వాసో
మౌనివరుశాపవశమునఁ బూనితి మహిషత్వ, మీవు పోఁగొట్టి తహో! ౧౬౩

ఆ॥ కాన నసురసహజమైన నా దౌష్ట్యంబు విడిచినాఁడ నేను వేడ్కతోడ,
నేఁటినుండి జనని! నీ కింకరుండనై యుండువాఁడ, దండమొసఁగువాఁడ” ౧౬౪

వ॥ అని యర్థించుటయుఁ గృపణంబగు తద్వచనంబు విని యాసురేశ్వరి కృపావిష్టయై వ్యోమస్థితులగు సురలతో నిట్లనియె , ౧౬౫

ఉ॥ "ఏమియొనర్తు దైన్యమువహించి నుతించుచునున్న వాఁడు వీఁ
డోమురదగ్రణాల్ ! విముఖు నుజ్ఝితశస్త్రుఁ "ద్వదీయుఁడం గదన్
దీనుఁడ" నన్న వానిని వధింపఁగఁజాల రణంబులోపలన్
నేను బితన్ వధించిన యనీతిపరుండయినన్ నిజంబుగన్" ౧౬౬

వ॥ అనియిట్లువక్కాణించుటయు నవ్వేల్పులు ౧౬౭

ఉ॥ "ఈయసురాధమున్ వడి లయింపఁగఁజేయకయుంటివేని దే
వీ ! యఖిలప్రపంచమును వెంటనె సంక్షయమొందు రూఢిగన్,
నీయుదయంబుకోసరయి నెట్టన మా పడినట్టి కష్టమున్
బాయనిశ్రద్ధఁ దన్మృతికిఁ బడ్డ త్వదీయ శ్రమమ్ము వమ్మగున్" ౧౬౮

వ॥ అనినవిని వెండియు దేవియిట్లనియె, ౧౬౯

కం॥ "అమరవరులార ! యేతద్విషయమునఁ బొలియింప, నుఱక విడువనుగూడన్,
శ్రమపడనక యిట్లు కలకాలముఁ గడముం దేగ్రహించి బలి వసియింతున్" ౧౭౦

వ॥ అనియిట్లువచించుటయు మఱియు బృందారకులు ౧౭౧

ఉత్సాహము॥ "బాగుబాగ మహాసురేశి ! భవదుదీరితం బిదే
బాగుగం గనంబడెను సుపర్వులకునుగూడ, నీ
వీగతిని ధృతాయుధవయి యెంతయున్ భయంబుగన్
వేగఁ గొల్వఁబడెదు పోతువీఁపుపైన నుండుచున్, ౧౭౨

మ॥ ఎవఁడీరూపముతోడనున్న నినుఁదా నీక్షించిపూజించు విం
ధ్యవనావాసినివయ్యు వాని సవిధంబందే వసింతీవు, వే
యువచింపం బనిలేదు, వి న్నఖిలలోకేష్టావహాంబా మదు
క్తి, వరారోహా! భవద్వశంబ యిఁకఁ బృథ్వీభృద్బలంబంతయున్, ౧౭౩

మ॥ నిను ధ్యానించి నమస్కరించి మిగులన్ నిష్ఠన్ సమర్పించి యొ
య్యనఁ బ్రస్థానమునో ప్రవేశమునో చేయంగల్గుచో నెట్టిదు
ర్గమునందున్ సిద్ధినిబొందు సర్వవిధులన్ సర్వత్ర, వాక్రువ్వఁగన్
బనియేలేదిఁక సద్భటాళియగుచోఁ బంచాస్యసంచారిణీ! ౧౭౪

సీ॥ కలుగ దెన్నటికి నకాలికమరణంబు మారీమసూచిక భూరిరుజలఁ
బెట్టరావు పదంబు పీడాపిశాచముల్ మహితమహా నాత్మీయమందిరమునఁ
బ్రాప్తింపవెపుడు నుపద్రవంబులు దుష్టశార్దూలముఖ సత్త్వచయమువలన
సంభవింపఁగఁబోదు సాధ్వసం బరిచోరన్నృపవహ్నిమూలమ్మై యెడఁదలోన

నిష సితాష్టమి నవమి ని న్నెక్కుడైనభక్తితోడను బూజించు పంచజనున
కొక్కొ యేఁడాదివఱకును నిక్కముగను శ్రీమతీ! మహిషాసురశ్రేష్ఠమథని!" ౧౨౫

వ॥ అనిపలికి తదనుజ్ఞాతులై యమరావతీపురంబున కరిగిరి, పాకశాసనుండు చిర కాలంబునకు మగల స్వారాజ్యంబునుబడసి మహాసంతోషంబున హతకంటకంబుగాఁ ద్రైలోక్యంబుం బాలించె, నంత లోకంబులన్నియు సుఖపూరితంబులయ్యె, దేవతలు ముల్లోకంబులకుం జని యజ్ఞభాగంబులు భుజియించిరి, పదపడి యాదేవి జగత్త్రయస్థ, సర్వతీర్థక్షేత్రంబులయందును విశేషించి దేవస్థానంబులయందును బ్రఖ్యాతయైనిలిచె, నింతిలోపల సురథుండను నానత్తరాజొకఁ డుద్భవించి పరమభక్తి నీక్షేత్రంబునన యాలయాదులు నిర్మింపించి కొలిచెఁ, జైత్రశుక్లాష్టమిని భక్తిమై నెవఁ డాయమను దర్శించు నప్పురుషుండు సంవత్సరపర్యంతముం గృతార్థుఁడయ్యెడు

## —• కే దా రో త్ప త్తి •—

కం॥ నను మీరడిగినవిషయము "దనుజుం డాదేవిచేతఁ దానెట్లు హతుఁడ
య్యెను" ననునది, వినిచితినది. వినుఁడింకఁ గేదారకథను వినిపింతు మునుల్!" ౧౨౬

వ॥ అనియిట్లు సూతుండు వాక్రుచ్చుటయు నమ్మహర్షులు ౧౨౭

కం॥ "హిమవద్గిరి గంగాద్వారమునం గేదారమనుచు శ్రవణించితి, మే
క్రమమున నది యిటనుండెనో శ్రమమనక వచింపుమయ్య సాధువరేణ్యా!" ౧౨౮

వ॥ అనియడిగిన సూతుండిట్లనియె, ౧౩౦

కం॥ "కేదారేశ్వరుఁ డాహిమభూధరమున నష్టమాసములె యుండుచు సం
మోదమ్మున నీక్షేత్రములోఁ దక్కటినాల్గునెలలు లోలత నుండున్, ౧౩౧

కం॥ నాల్గునెల లెండకాయున నాల్గునెల ల్వానకాయునను నటనుండన్
గ్గలెడిఁగానీ చలివడినాల్గునెల ల్తప్ప కిందునన వసియించున్" ౧౩౨

వ॥ అనియిట్లువచియించుడు నమ్మహామునులు మఱియును ౧౩౩

ఆ॥ "ఏల యమ్మహేశుఁ డీక్షేత్రమున నాల్గునెలలకాల ముండవలసివచ్చెఁ,
గరముసందియంబు గలిగె మాకునములఁ, దీర్పవయ్యవేగ ధీమదగ్ర్య!" ౧౩౪

వ॥ అననవిని సూతుండు వెండియునిట్లనియె, ౧౩౫

కం॥ మును వైవస్వతనామకమనుకాలారంభమందు మహిని హిరణ్యా
క్షునిశాచరుండు తేజోఘనుఁడు తపోబలయుతుండు కడఁక జగంబున్ ౧౨౬

వ॥ వ్యాపించి త్రిదశాధిపు నిరసించి వీర్యప్రభావంబువలన దేవతల హవిర్భాగంబులు హరియించుచుండుటయు రాజ్యశ్రీపరివర్జితుండైన శక్రుండు దుఃఖార్తుండై సురలతోఁగూడ గంగాద్వారంబునకరిగి తపంబొనరించె, నంతఁ దత్తీవ్రతపోమయుం

డగు మహాదేవుండు స్వయంబు మహిషరూపంబువహించి యింద్రునితో ౧౮౮

తే॥ "ఎల్లయసురులలోపల నెవరినిపుడు దారుణముచేయవలెనొ యీతనువుచేత
నంతయునునాకుఁ జెప్పు మోయమరనాథ! యరిగి శిక్షింప యాపని నాచరింతు"

వ॥ అనిపలుకుటయు నింద్రుండిట్లనియె, ౧౮౯

సీ॥ "అసురవర్యుండైన యాహిరణ్యాక్షుండు చాపమెత్తఁగఁజుట్టె సర్వ యుర్వి,
నిజబాహుబలమున నిర్జితాఖిలసురుం డాహవభూమి సుబాహునాముఁ,
డురుకీర్తి వక్రకంధరధరుండగుచుఁదాఁ గడుదుర్జయుండు వక్రకంధరుండు,
తనదు శృంగములచేతన యూఁదులోకముల్ పాలియించుచుండెడిఁబో త్రిశృంగుఁ,
డనయము గ్రుద్ధాయుతాసక్తనయనుఁడై లోకములను ద్రింగు లోహితాక్షుఁ,
డిట్టి దైత్యగణముఁ బట్టి విదారింప హరుని తక్కఁ గను నల్పులగుట" ౧౯౦

వ॥ అనినవిని భగవంతుండు మహాబలుండగు హిరణ్యాక్షదానవాధ్యక్షుండుండు నెడకు నడచుటయుఁ బర్వతోపమంబై భయంకరంబుగంబఱతెంచు నమ్మహిషాకృతిని దూరమంత పొడగాంచి కొందఱు వాళ్ళతోడను గొందఱు కత్తులతోడను రక్కసులు నలుతట్టులం జుట్టుకొని కొట్ట మొదలిడి బలగర్వంబున ఱంకెలువైచుచు నాయుధ భుజములఁ జఱచుకొనుచుండగా దేవుండు వారినందఱను లీలమైఁ బ్రహరించి యా మంత్రిపతుష్టయసహితుండై శస్త్రంబుగైకొని యెదురునడచు దానవేంద్రు శృంగప్రహారంబున యమునింటికనిచి పిమ్మటఁ బ్రొద్దడలఁ బిలుకుమార్చి నలువైపులం బలుదైత్యులచేఁ గొట్టఁబడుచును సుబాహుప్రముఖుల నందఱం బొరిగొనియె, నతికష్టంబున యత్నించి గుఱిచూచికొట్టిన శస్త్రప్రహారంబులుసహిత మొకపుడేని తద్దేహంబునకుం దగులక, యుద్ధంబునఁ బ్రధానులగు నారక్కసులయు ఖండించి సురల మహేశ్వరుం డింద్రునొద్ద యెడకు వచ్చి సంతోషంబుగా ౧౯౧

శా॥ "నీచేతన్ వధియింపఁబడ్డయసురుల్ నీచాతినీచాత్మకుల్
నాచేతన్ వధియింపఁగాఁబడిరి యోనాకేశ! నీవింతటన్
బ్రాచీనంపు స్వారాజ్యమేలు, మఱియుం బ్రాలేయశైలస్థలిన్
వేచేరన్ వలెఁగానఁ గోరు వరముల్ వేఁడొండు, పూరించెదన్" ౧౯౨

వ॥ అనివక్కాణించుటయు నింద్రుండిట్లనియె, ౧౯౩

కం॥ "ఏతద్రూపముతోడన యీతావుననుండవలయు నీశ్వర! యింకన్,
బ్రీతిని లోకత్రయవిఖ్యాతకుశల ధర్మరక్షణాదరమతితోన్" ౧౯౪

వ॥ అనియిట్లువక్కాణించుటయు భగవంతుండు ౧౯౫

ఆ॥ "సకలభూతములకుఁ జంపనశక్యుఁడై వఱలుచున్నయట్టి వానివధకు
నిట్టిరూపుతోడ నే జనియించితిఁ, బట్టిచంపితిని విపత్తుఁగొలఁగ, ౧౯౬

ఆ॥ కాని నీదుమాట కాదన కీహాపుత్రతోనె యీస్థలంబులోనె నేను
నిఖిలదేహులకును నిర్వాణ మొసఁగుచు నుండువాఁడ నింద్ర! యీఁకడిలును"

వ॥ అని శుద్ధస్ఫటికసంకాశంబును క్షీరనీకాశసుస్వాదుజలపూరితంబును నగు నొక్కకుండంబు నిర్మించి వేలుపులు వినుచుండ విరూపాక్షుండు సురలఁ బురుహూతు నితో నిట్లను, ౧౯౮

ఉ॥ "ఎవ్వఁడు శుద్ధుఁడౌచు నను నీక్షణచేసి కరద్వయంబుచే
నివ్వరకుండతోయముల నెంతయు భక్తినిఁ గ్రోలు వాఁడు తా
నవ్వల స్వత్రివంశముల నత్యఘయుక్తములౌచు దుర్గతిన్
నెవ్వగనొందుచుండినను నెమ్మిఁ దరింపఁగఁజేయు వాసవా! ౧౯౯

కం॥ కుడిచేతఁ దండ్రివంశ మ్మొడమచెయిం దల్లివంశ మిటుతరియించున్,
గుడియెడమవి రెండును దనయెడలం దారకములౌ నుదీరితభంగిన్" ౨౦౦

వ॥ అనినవిని యింద్రుండు ౨౦౧

ఆ॥ 'ఏను దివమునుండి యేతెంచి యిచ్చోట కహరహంబు నిను నర్చఁజేతు,
నిట్లు స్వచ్ఛమైన యీకుండజలములఁ దమిని గరయుగమునఁ ద్రావుచుందు, ౨౦౨

కం॥ "కేదారయాత్ర"యనుచు నుమాదయితా! యంటివీవు మహిమ మునగుమున్,
గేదారనామమున నిరియాదిగఁ గీర్తింపఁబడెద నాహేతువునన్" ౨౦౩

వ॥ అనినవిని భగవంతుండు వెండియునిట్లనియె, ౨౦౪

కం॥ "ఇటులొనరించెద వేనిన్ ఘటియింపదు నీకు భయము క్రివ్యాధులచే,
స్ఫుటమగు తేజంబును నీపటుగాత్రము నావరించు, బలపడు శ్రీయున్" ౨౦౫

వ॥ అనియిట్లువాక్రుచ్చుటయు సహస్రాక్షుండు కేదారునకుఁ జూడసొంపగు నాలయంబుగట్టించి నమస్కరించి తదాజ్ఞంగైకొని మేరుశృంగసంస్థితంబగు నిజావాసంబునకుఁ జనియు, నదిమొదలు నిత్యంబును స్వర్గంబునుండి యేతెంచి కేదారుం బూజించి మంత్రోదకంబును ముమ్మాఱు పానంబుచేసి పోవుచుండుటయు నొకానొకసమయంబున నప్పర్వతశిఖరంబును గుండంబును నాలయంబును దేవుండును నంతయు మంచుచే నావరింపఁబడ దుఃఖితుండై పరమభక్తి నాదిక్కునకు మ్రొక్కి గృహంబునకరిగె, నట్లు వచ్చిపోవుచుండెడి యింద్రునకుఁ గేదారదర్శనంబు లేకుండనే నాల్గుమాసంబులు గడచుడు గ్రీష్మకాలంబున మరల నాదేవుండు మహిమరూపంబునఁ గనంబడియె, నంత నమ్మాసచతుష్టయంబును శ్రద్ధాభక్తుల గీతవాద్యాదికంబు లొనరించుచుం గొలువ దేవుండు తచ్ఛ్రద్ధం దిలకించి ౨౦౬

తే॥ "సంతసించితి నింద్ర! నీసలుపఁబడు ననన్యభక్తిపురస్సరార్చాదికమునఁ,
గోరుకొను మెద్దియేనియు మాఱుపలుక కొసఁగెదను నీదుహృదయమం దున్నదాని"

వ॥ అనిన నింద్రుండు ౨౦౭

చ॥ "త్రిభువనసంస్థితాఖిలము దేవ! భవత్కృప యుండఁబట్టి యే
శుభముగ నాయధీనమయి శోభిలుచున్నది యింటఁగావునన్
విభవములేలశాకునిఁక, విస్తృతమైన యనుగ్రహంబుచే
నభయమొసంగుదేని విను మంతిమవాంఛితమున్ వచించెదన్, ౨౦౯

ఆ॥ ఈమహీధ్రరాజ మినుఁడు మీనంబున నడుగువెట్టుటాది యష్టమాస
ములె సుగమ్యు, మవల నళిఁజొచ్చుటాదిగా నడవరాకయుండు నాల్గునెలలు, ౨౧౦

ఉ॥ మంచున నావృతంబగుట మాసచతుష్టయ మేనె యిందుఁదో
తెంచఁగఁజాలకుంటిఁ, నరుదెంచుటయెట్లిఁక నల్పసత్వముల్
కాంచి యిదంతయున్ దివినొ కాక రసాతలమందొ భూమినో
మంచిగనుండుచుండుమిఁక మాహిమరూపముతోఁ ధూర్జటీ!" ౨౧౧

వ॥ అని ప్రార్థించుటయుఁ బెద్దయుంబ్రొద్దు యోజించి పరమసంతోషంబున

తే॥ "ధరణి నావ గ్రమను పేరఁ బరఁగునట్టి దేశమొక్కటి యుండెడు దివిజనాథ!
హాటకేశ్వరసంజ్ఞమై యచటశోక్క మామక క్షేత్రమలరారు మహితమగుచు, ౨౧౩

తే॥ అచట వృశ్చికసంక్రమమాదిగాఁగఁ గుంభసంక్రమణాంతముంగూడ నుందుఁ,
గాన ద్రుతమేగి యట గుడిఁగట్టఁజేసి నిలుపుమద్దాన నారూపు, నలుపు మర్చ ౨౧౪

ఆ॥ నీనిమిత్త మందు నిజమైన తేజంబుఁ దాల్చియుండఁగలను దావకోక్తి
శ్రమములేకవచ్చి క్రమముగా నెల్లరుం బూజచేసి యవలఁబోవునటుల" ౨౧౫

వ॥ అనియిట్లుపలికిన సహస్రాక్షుండు చని యంతయు నట్లొనరించి తద్రూపంబగు కుండంబు గూడఁ ద్రవ్వించి యందాపరింపఁదగునవియు నట్లకావించె, భగవంతుండు రమ్యంబగుహిమాచలంబునుండియిచ్చటికివచ్చుటకుంగల కారణం బియ్యది, యెవ్వఁడా కేదారుఁ జలికాలమునాల్గునెలలును బూజించు వానికి శుభంబుగలుగు, నితరకాలమునఁ బూజించువానికిని బాపక్షయంబగు, నాదేవుసన్నిధిం గావించు గీతనృత్యంబులు ప్రశంస్యంబులని సర్వశాస్త్రవిశారదులు వాక్రుచ్చెద, రిందువిషయమై తొల్లి సురర్షియగు నారదుండు ౨౧౬

కం॥ "కేదారజలముగ్రోలిన మేదిని గయఁ బిండమిడిన మిక్కిలిశ్రద్ధన్
వాదుడిగి బ్రహ్మమెఱిఁగిన రాదుపునర్జన్మ మట్టి ప్రజలకు నెపుడున్" ౨౧౭

వ॥ అని గీతంబు పాడియుండె, సర్వపాతకనాశనంబగు నట్టి కేదారాఖ్యానంబు సర్వంబును మీ కెఱింగించితి, నాదేవు నగ్రంబున నెవఁడియ్యది విను వినిపించుఁ జదువు వాఁడు తత్క్షణంబ పాపవిముక్తుండగు, ౨౧౮

# చందా యొసంగిన ప్రధాన పోషకులు.

౧ రాజా బెల్లపురవల వెంకటరాఘవేంద్రరావు బహద్దరు జాగీరుదారుగారు, సహాబుపేట
౨ రామసింగుగారు, నెల్లుట్లవగైరా సంస్థానముల మానేజరు, నెల్లుట్ల
౩ శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరి స్వాములవారు
౪ శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్ష స్వాములవారు
౫ బొక్కరాజు పరాంకుశరావు దేశముఖుగారు, యాదవరము

## పోషకులు

౧ యార్లగడ్డ రంగనాయకులు నాయుడుగారు, కారంచేడు
౨ జాగర్లమూడి కుప్పస్వామినాయుడుగారు, కారంచేడు
౩ అల్లాడి లక్ష్మణరావుగారు, కరణం, జంగపల్లి
౪ సింగీతము అమృతరావుగారు, పుక్తేదారు, కోన్న

## సహాయులు

౧ పట్వారి నారాయణరావుగారు, క్షీరసాగరము
౨ నెల్లుట్ల నరసింహారావుగారు, చినమదూరు
౩ తిప్పరాజు కామేశ్వరరావుగారు. కరణం, దుగ్గిరాల
౪ మెదక్ కిషన్ రావు దేశముఖుగారు, నల్లపల్లి
౫ నార్నెపాటి వెంకటసుబ్బారావుగారు, నల్లపల్లి
౬ నరసింహస్వామివారు, యాదగిరి
౭ చీరకాయల రామారావుగారు, రాయగిరి
౮ భాస్కరాయని వెంకట రామయ్యగారు, కంగపల్లి
౯ శివలెంక రామలింగయ్యగారు, డాక్టరు, హనుమకొండ
౧౦ పెల్లలమఱ్ఱి సోమయాజులుగారు, తహశీలుదారు, కురిబాల
౧౧ జానపాటి సుబ్రహ్మణ్యంగారు, ఆక్టింగు కరణం, పాపయపాలెము
౧౨ చిక్కరాజు మట్టుపల్లి రావుగారు, కరణం, చెలకుర్తి
౧౩ కూరాడి వెంకటరత్నముగారు, వకీలు, గుంటూరు
౧౪ కపులూరి నరసింహారావుగారు, ఈలపోలు
౧౫ గోటేటి వేణుగోపాలరావుగారు, పోలీసుసబిన స్పెక్టరు, ప్రత్తిపాడు
౧౬ కాకుమాను హనుమయ్యగారు, నర్సారావుపేట

# అభినవసరస్వతి

పత్రికాధిపతి:— జానపాటి పట్టాభిరామశాస్త్రి.

ఇది యొకమాసపత్రిక. ఇందు వర్ణాశ్రమధర్మబోధక గ్రంథములును విమర్శనములును వ్యాసములును ప్రకటింపఁబడును. చందా సం॥ 1 కి రు 2—0—0

## ఈ కార్యస్థానమున వెలకుదొరకు పుస్తకములు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1 | అప్పయాచార్యవిజయము | ... | 0 | 4 | 0 |
| 2 | కరిణీకోద్ధారిణి [వ్యూరి వీరభద్రకవి] | ... | 0 | 4 | 0 |
| 3 | వాసంతికాపరిణయ నాటకము | ... | 0 | 4 | 0 |
| 4 | కంసవధ నాటకము | ... | 0 | 8 | 0 |
| 5 | చమత్కారమంజరి [సింహాద్రి వెంకటాచార్యులు] | | 0 | 4 | 0 |
| 6 | విరూపాక్షపీఠగురుపరంపర | ... | 0 | 2 | 0 |
| 7 | నీతిగీతులు [సుమతిశతకమునకు సంస్కృతము] | ... | 0 | 2 | 0 |
| 8 | విశ్వబ్రాహ్మణశబ్దఖండనము, బ్రాహ్మణశబ్దవిచారము | | 0 | 2 | 0 |
| 9 | విగ్రహారాధన ఖండనఖండనము | ... | 0 | 4 | 0 |
| 10 | చిత్తూరుజిల్లాతీర్పు విమర్శనము [పత్రికాధిపతి] | ... | 0 | 4 | 0 |
| 11 | సంగదోషము | ... | 0 | 3 | 0 |
| 12 | గురిగింజ | ... | 0 | 1 | 0 |
| 13 | పులిందావివాహము [పత్రికాధిపతి] | ... | 0 | 4 | 0 |
| 14 | వత్సలనీతిశతకము | ... | 0 | 1 | 0 |
| 15 | శివానందలహరి [తంగెడ రామకృష్ణకవి] | ... | 0 | 4 | 0 |
| 16 | లక్ష్మీవిలాసము [రాయసము వెంకటపతి] | ... | 0 | 4 | 0 |
| 17 | నర్సారావుపేట శతావధానము [తిరుపతివెంకటీయము] | | 0 | 3 | 0 |
| 18 | పశ్యాంపుశ్యాం | ... | 0 | 2 | 0 |
| 19 | పశ్యశబ్దవిచారము | ... | 0 | 2 | 0 |
| 20 | పురశ్చరణము | ... | 0 | 2 | 0 |
| 21 | శంతనురాజచరిత్ర | ... | 0 | 14 | 0 |
| 22 | వర్ణవ్యవస్థ | ... | 0 | 4 | 0 |
| 23 | స్వర్ణకారవ్యవహారము | ... | 1 | 8 | 0 |
| 24 | శుద్ధాంధ్రహరిశ్చంద్ర చరిత్రము | ... | 0 | 10 | 0 |
| 25 | తిరుపతివెంకటేశ్వరతత్త్వము | ... | 0 | 1 | 0 |
| 26 | సూతసంహిత-ఆంధ్రము | ... | 2 | 0 | |
| 27 | స్కాందమహాపురాణాంతర్గత నాగరఖండము | ... | 1 | 0 | 0 |

అభినవసరస్వతీ కార్యస్థానము,
జానపాడు, పిడుగురాళ్ళపోస్టు
గుంటూరుజిల్లా.